ఏజెన్సీ పేరుతో రద్దు చేసిన సొసైటీలను తక్షణమే పునరుద్ధరణ చేయాలి





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


ప్రతి విద్యార్థి ఆదర్శంగా ఎదగాలి





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 331 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- సోమవారం 24 నవంబర్ 2025




# సాయి మార్గాన నడుద్దాం..!

## పుట్టపర్తిలో ఘనంగా సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు

**మానవ రూపంలో అవతరించిన దేవుడు సత్యసాయి: సీఎం చంద్రబాబు**

**వేడుకలకు హాజరైన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి**

**సత్యసాయి ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, తాగునీటి సేవలను గుర్తుచేసిన ముఖ్యమంత్రి**

**పుట్టపర్తి నవంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ఆధ్వర్యంలో అధికారికంగా వేడుకల నిర్వహణ సత్యసాయిబాబా శతజయంత్యుత్సవాలు ఆదివారం పుట్టపర్తిలో ఘనంగా జరిగాయి. ఆయన చూపిన మార్గంలో పయనిద్దామని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, పలువురు ప్రముఖులు పిలుపిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం, సత్యసాయి సెంట్రల్ ట్రస్టు ఉమ్మడిగా నిర్వహించిన ఈ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సీఎంలు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, మేఘాలయ, ఉత్తరాఖండ్ హైకోర్టుల చీఫ్ జస్టిస్‌లు, రాష్ట్ర మంత్రులు లోకేశ్, సవిత తదితరులు పాల్గొన్నారు. మిగతా2లో...



## ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు

**: సత్యసాయికి సీఎం రేవంత్ రెడ్డి నివాళి**

**పాలమూరు దాహార్తిని తీర్చిన ఘనత సత్యసాయి ట్రస్టుదేనని వ్యాఖ్య**

**తెలంగాణలోనూ అధికారికంగా సత్యసాయి వేడుకలు**



## చరిత్ర సృష్టించిన భారత మహిళలు..

**తొలి అంధుల టీ20 ప్రపంచకప్ కైవసం**



**ఫైనల్‌లో నేపాల్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం**

**టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా నిలిచిన భారత జట్టు**

**ఫైనల్‌లో 44 పరుగులతో రాణించిన ఖులా షరీర్**

**కొలంబో వేదికగా జరిగిన తుది పోరు**

న్యూఢిల్లీ,నవంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్): భారత మహిళల అంధుల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. మొట్టమొదటిసారిగా నిర్వహించిన మహిళల అంధుల టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకుని సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. కొలంబో వేదికగా జరిగిన ఫైనల్‌లో నేపాల్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది. టోర్నమెంట్ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత జట్టు, ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా టైటిల్‌ను ముద్దాడింది.ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. భారత బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు నేపాల్ బ్యాటర్లు తడబడ్డారు. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి మిగతా 2లో...

## నేడు ఏలూరుకి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



**అమరావతి, నవంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలం ఐ.ఎస్.జగన్నాథపురంలోని నరసింహస్వామి క్షేత్రంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోమవారం శ్రీకారం చుట్టనున్నారు. ఇటీవల ఆలయానికి ప్రభుత్వం మంజూరు చేసిన 30 ఎకరాల భూమి కేటాయింపు పత్రాలను అధికారులకు అందజేసి, అక్కడే అభివృద్ధి పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తారు. అలాగే ఐ.ఎస్.జగన్నాథపురం గ్రామంలో 120 మీటర్ల మేర అభివృద్ధి చేసిన పంచాయతీరాజ్ మ్యాజిక్ డ్రెయిన్‌ను పరిశీలిస్తారు.

## తీవ్ర సంక్షోభంలో రైతులు

**సీఎం చంద్రబాబుపై ఘాటు విమర్శలు చేసిన జగన్**

**పంటల ధరలు పతనమైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శ**

**దుబారా ఖర్చులకు కోట్లు కేటాయిస్తూ రైతులను విస్మరించారని ఆరోపణ**

**ఉచిత పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ వంటివి నిర్వీర్యం చేశారని ధ్వజం**

**ప్రభుత్వ వైఫల్యాలపై రైతులు కాలర్ పట్టుకునే రోజు వస్తుందని హెచ్చరిక**




**అమరావతి, నవంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారని, వారి బతుకులు ఆగమ్యగోచరంగా మారాయని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రికార్డు స్థాయిలో పంటల ధరలు పతనమైనా ప్రభుత్వం కనీసం కన్నెత్తి చూడటం లేదని, ఇది చంద్రబాబు దుర్మార్గ పాలనకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. మిగతా 2లో...

## ఏఐ సద్వినియోగానికి ప్రపంచ కూటమి అవసరం

**-జి 20 సమ్మిట్ లోప్రధాని నరేంద్ర మోడీ పిలుపు**

**న్యూఢిల్లీ, 23(పిసిడబ్ల్యూ న్యూస్):** దుర్వినియోగం అరికట్టేందుకు ప్రపంచ కట్టుబాట్ల కూటమి ఏర్పాటు అవసరం అని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు నిచ్చారు. జి 20 సమ్మిట్ లో ఆయన మూడో సెషన్‌లో ఆదివారం టి, వి నూత్న పరిణామాల విషయంపై విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు. అత్యంత కీలకమైన సాంకేతిక తు మానవ కేంద్రీకృతం కావాల్సిందే. 2లో...



## నేడు సుప్రీంకోర్టుకు కొత్త సీజే...

**భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్**

**సోమవారం బాధ్యతలు స్వీకరించనున్న నూతన సీజేఐ**

**2027 ఫిబ్రవరి 9 వరకు పదవిలో కొనసాగింపు**




## గ్లోబల్ సమ్మిట్‌కు అంతర్జాతీయ స్థాయి ఏర్పాట్లు

**డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్**

**హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో ఏర్పాట్లను సమీక్షించిన సీఎం రేవంత్**

**అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం**

**సదస్సులో 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్ విడుదల**



**హైదరాబాద్ ,నవంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఈ సదస్సు వేదికను ఆయన సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. సదస్సు ఏర్పాట్లు అంతర్జాతీయ స్థాయిలో

మిగతా 2లో...

## నేనూ రైతుబిడ్డనే

**మీకు అండగా ఉంటా.. అన్నదాతలకు చంద్రబాబు లేఖ**

**నేటి నుంచి 'రైతన్నా.. మీ కోసం'**


**లాభసాటి సాగుకు పంచసూత్రాలపై అవగాహన**

**అన్నదాతల ఇళ్లకు ప్రజాప్రతినిధులు, అధికారులు**

**టెక్నాలజీ తోడైతే రైతుకు తిరుగుండదు: సీఎం**

**అమరావతి, నవంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** పంచ సూత్రాలతో లాభసాటి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమాన్ని రాష్ట్రప్రభుత్వం సోమవారం నుంచి చేపడుతోంది. వారం రోజులు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు అన్నదాతల ఇళ్లకే రానున్నారు.

మిగతా 2లో...



# సాయి మార్గాన నడుద్దాం..!

(మొదటి పేజీ తరువాయి)

దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులు సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. మంగళవాయిద్యాలు, భజనలు, సాయినామ జపంతో పుట్టపర్తి మార్మోగింది.

భగవాన్ సత్యసాయి 1926 నవంబరు 23న ఒక లక్ష్యం కోసం ఈ పుణ్యభూమిలో అవతరించిన మహోన్నత వ్యక్తి అని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ పవిత్ర నేలపై 86 ఏళ్లపాటు తన జీవన ప్రయాణాన్ని సాగించిన బాబా, తన బోధనలను ప్రపంచానికి అందించారన్నారు. భక్తులకు జ్ఞానాన్ని బోధించి, సన్మార్గం చూపారని కొనియాడారు. సత్యసాయి శతజయంత్యుత్సవాల్లో ఆయన ప్రసంగించారు. మానవ రూపంలో మనం చూసిన దైవమే బాబా అని కొనియాడారు. 'సమాజ సేవ, సమస్యకు పరిష్కారం, ఆధ్యాత్మిక భావన, ప్రశాంత జీవనం, ముక్తి మార్గంతో కోట్ల మంది జీవితాలను బాబా ప్రభావితం చేశారు. ఎనిమిదేళ్ల వయసు నుంచే దైవచింతన కలిగి భిన్నంగా వ్యవహరించారు. 1940 మే 23న సత్యసాయి వయసు 14 ఏళ్లు. అప్పుడే ఆయన సత్యనారాయణరాజు నుంచి సత్యసాయిగా సాక్షాత్కరించారు. అవతరించడానికి ఈ పుణ్యభూమిని ఎంచుకున్నారు. చిత్రావతి నది ఒడ్డున పుట్టపర్తిని ఆధ్యాత్మికతకు, దైవత్వానికి నిలయంగా మార్చారు. లవ్ ఆల్-సర్వ్ ఆల్, హెల్ప్ ఎవర్-హర్ట్ నెవర్ అని బోధించారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస సిద్ధాంతాలతో నూతనాధ్యాయం ప్రారంభించారు.

విశ్వశాంతి, విశ్వ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని ఆయన కోరుకున్నారు. భగవాన్ మనో దర్శనం ద్వారా దేశ, విదేశాల నుంచి సంపన్నులు, ప్రముఖులు వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించారు. ఎవరూ పిలవకున్నా.. వారంతటవారే వచ్చి ఆయన సిద్ధాంతాన్ని పాటించారు. డబ్బు, పదవి, పేరు ఉన్నా.. ఎక్కడా లేని ప్రశాంతత పుట్టపర్తిలో పొందారు. బాబా లేకపోయినా ఆయన నింపిన స్ఫూర్తి ఉంది. శతజయంతితోపాటు ఈ రోజుకు మరో విశిష్ఠత ఉంది. ప్రశాంతి నిలయాన్ని నిర్మించి 75 ఏళ్లయింది. ఇది ఆధ్యాత్మిక సంబరాలకు వేదికైంది. భక్తుల బాధలు, కష్టాలకు పరిష్కారం చూపే నిలయంగా మారింది. ప్రశాంతి నిలయం ఒక ఎనర్జీ సెంటర్' అని అన్నారు.



### సత్యసాయి సంస్థలతో సేవలకు రూపం

మానవ సేవే.. మాధవ సేవగా భావించే బాబా.. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు ద్వారా సేవలను మరింత విస్తరించారని చంద్రబాబు చెప్పారు. విద్య నుంచి వైద్యం వరకు, తాగునీటి నుంచి మానసిక సంతృప్తి వరకూ అందరికీ అన్నీ దక్కేలా చేశారని.. 1960లో ఆయన స్థాపించిన సత్యసాయి సంస్థలతో సేవలకు రూపం వచ్చిందని తెలిపారు. 'ట్రస్టు ద్వారా దేశ, విదేశాల్లో అనేక సేవలు అందుతున్నాయి. 140 దేశాల్లోని 2 వేల కేంద్రాలకు ఇది విస్తరించిందంటే బాబా సేవలు ఏ పాటివో అర్థం చేసుకోవచ్చు. ఈ రోజుకు కూడా 7.50 లక్షల మంది సేవాదళ్ సభ్యులు ఉన్నందుకు గర్వపడుతున్నాను. 102 సత్యసాయి పాఠశాలల్లో 60 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. రూ.550 కోట్లతో ఏపీ, తెలంగాణ, తమిళనాడుల్లోని 1,600 గ్రామాల్లో 30 లక్షల మందికిపైగా ప్రజలకు తాగునీటిని అందిస్తున్నారు. చెన్నై తాగునీటి పథకం ఆధునికీకరణకు సత్యసాయి రూ.250 కోట్లు ఖర్చు పెట్టారు. ఆయన సేవలను చాటేందుకు రాష్ట్రప్రభుత్వం అధికారికంగా శతజయంత్యుత్సవాలు నిర్వహిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అభినందిస్తున్నాను' అని తెలిపారు. సత్యసాయి సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు బాబా ఇక్కడకు రప్పించారని, వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నానన్నారు. మనది వసుధైక కుటుంబం.. ఇది భారతీయులకు మూలం.. సత్యసాయి బోధనల ద్వారా దీనిని నిలబెట్టుకుందామని భక్తులకు పిలుపిచ్చారు.

### ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు

**: సత్యసాయికి సీఎం రేవంత్ రెడ్డి నివాళి**

'మానవ సేవే మాధవ సేవ' అనే సూత్రాన్ని కేవలం ప్రవచించడమే కాకుండా, ఆచరణలో చూపి ప్రభుత్వాలతో పోటీపడి ప్రజలకు ఉచిత విద్య, వైద్య సేవలు అందించిన మహనీయుడు శ్రీ సత్యసాయి బాబా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పేదలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను, ప్రాణం నిలిపే వైద్య సేవలను అందించి ప్రజల హృదయాల్లో భగవంతుడిగా నిలిచిపోయారని ఆయన అన్నారు.

పుట్టపర్తిలో ఆదివారం జరిగిన శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబా శత జయంతి వేడుకల్లో పాలుపంచుకోవడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. సత్యసాయి జన్మించి నడయాడిన ఈ నేల ఎంతో పవిత్రమైనదని, ప్రపంచ నలుమూలల నుంచి ప్రముఖులు ఈ వేడుకలకు హాజరుకావడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రజలలోనే భగవంతుడిని చూసి, ప్రేమతో వారిని గెలుచుకున్న గొప్ప వ్యక్తి సత్యసాయి అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఆయన చేసిన నిస్వార్థ సేవలే ఆయన్ను దైవంగా పూజించేలా చేశాయని అన్నారు. బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి కోట్లాది మందిలో నేటికీ సజీవంగా ఉందని చెప్పారు. "ప్రేమతో ఏదైనా సాధించవచ్చని బాబా నిరూపించారు. ఆయన ఆత్మ మనందరిలోనూ ఉంది. మీ అందరిలోనూ ఆ స్ఫూర్తి కనిపిస్తోంది" అని ఆయన సభికులను ఉద్దేశించి అన్నారు.

సత్యసాయి ట్రస్ట్ సేవలు కేవలం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా తమిళనాడు, కర్ణాటకతో పాటు ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో విస్తరించడం అభినందనీయమని సీఎం పేర్కొన్నారు. విద్య, వైద్యం, తాగునీరు వంటి కీలక రంగాల్లో ట్రస్ట్ అందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రత్యేకించి, ఉమ్మడి పాలమూరు (మహబూబ్‌నగర్) జిల్లాలో తీవ్రమైన తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రజల దాహార్తిని తీర్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

సత్యసాయి ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణలో ట్రస్ట్ సేవా కార్యక్రమాల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని ఈ వేదికగా ఆయన కీలక ప్రకటన చేశారు.

# తీవ్ర సంక్షోభంలో రైతులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు తమ పంటలను తామే ట్రాక్టర్లతో దున్నేసుకునే దయనీయ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ మేరకు జగన్ ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. "చంద్రబాబు గారూ, మీ దుర్మార్గ పాలనతో రైతుల ఒంటి మీద చొక్కా కూడా లేకుండా చేసి, ఇప్పుడు మళ్లీ వారి కాలర్ ఎగరేసేలా చేస్తామంటూ ప్రగల్భాలు పలకడం సిగ్గుచేటు. రైతుల కష్టాలు, కన్నీళ్లు కనిపించకుండా చేసేందుకే 'రైతన్నా.. మీకోసం' పేరుతో డైవర్షన్ పబ్లిసిటీ స్టంట్లు చేస్తున్నారు. గత 18 నెలల కాలంలో మీరు రైతుల కోసం ఎక్కడ, ఎప్పుడు నిలబడ్డారో చెప్పాలి" అని జగన్ నిలదీశారు.ప్రభుత్వం దుబారా ఖర్చులు చేస్తోందంటూ జగన్ తీవ్రంగా స్పందించారు. "మీరు తిరగడానికి మూడు విమానాలు, ఆరు హెలికాప్టర్లు, మీ విదేశీ పర్యటనలు, రాజకీయ కక్ష సాధింపు కేసుల కోసం లాయర్లకు, మీ పబ్లిసిటీ పిచ్చికి, మీకు డప్పు కొట్టే ఎల్లో మీడియాకు కోట్లాది రూపాయలు తగలేస్తున్నారు గానీ, రైతులను ఆదుకోవడానికి మాత్రం మీకు మనసు రావడం లేదు" అని ఆయన ఆరోపించారు. పది వేల మందితో టెలికాన్ఫరెన్స్ పెట్టామని గొప్పలు చెప్పుకోవడం కాదని, పది మంది కలెక్టర్లకు ఫోన్ చేసి ధరల స్థిరీకరణకు నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని ఎందుకు ఆదేశించలేకపోయారని ప్రశ్నించారు.ధాన్యం, మొక్కజొన్న, అరటి, కొబ్బరి, పత్తితో పాటు గతంలో కందులు, మినుములు, మిర్చి, పొగాకు, ఉల్లి, మామిడి వంటి పంటల ధరలు దారుణంగా పడిపోయినా ప్రభుత్వంలో చలనం లేదని జగన్ విమర్శించారు. "ఈ 18 నెలల్లో 16 సార్లు ప్రకృతి విపత్తులు వస్తే ఒక్కసారైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నారా? రైతుల పక్షాన మేము పోరాడితే మాపై ఎదురుదాడి చేస్తూ, అన్యాయంగా కేసులు పెడుతున్నారు. మిర్చి, మామిడి రైతుల విషయంలో చేసిన హడావుడి ప్రకటనలు ఆచరణలో ఏమయ్యాయి?" అని ధ్వజమెత్తారు.తమ ప్రభుత్వ హయాంలో రైతులకు కల్పించిన భద్రత, భరోసాలను ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని జగన్ ఆరోపించారు. "ఉచిత పంటల బీమాను రద్దు చేశారు. రైతులకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు ఎప్పుడిస్తారు? ఎన్నికల్లో 'అన్నదాతా సుఖీభవ' కింద ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పి, రెండేళ్లకు ఇచ్చింది కేవలం రూ.10 వేలు మాత్రమే. ఆర్బీకేలు, ఇ-క్రాప్, పొలం వద్దే పంట కొనుగోలు వంటి వ్యవస్థలన్నీ నాశనం చేశారు. రైతులు ఎరువుల కోసం బ్లాక్ మార్కెట్‌ను ఆశ్రయించే దుస్థితికి తెచ్చారు" అని జగన్ విమర్శించారు.ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ మోసాలను, వంచనను, నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ, చంద్రబాబు కాలర్‌తో పాటు ఆయన పార్టీ నేతల కాలర్‌ను పట్టుకోవడానికి రైతులు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దని జగన్ తీవ్రంగా హెచ్చరించారు.

# నేనూ రైతుబిడ్డనే

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వారికి రాసిన లేఖను కరపత్రం రూపంలో అందించనున్నారు.

కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి, రైతు సంక్షేమానికి అందిస్తున్న.. ఇకపై చేపట్టనున్న చర్యలను ఆయన అందులో ప్రస్తావించారు. కొత్త ఆలోచనలు పంచుకుంటూ, మార్పునకు నాంది పలకడానికి ప్రభుత్వానికి అన్నదాతలందరూ తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తానూ పాల్గొంటానని సీఎం ప్రకటించిన సంగతి తెలిసిందే. సంక్షిప్తంగా ఆయన లేఖ సారాంశమిదీ..

నేనూ రైతు బిడ్డనే.. రాష్ట్రంలోని ప్రతి కర్షకుడి కష్టం నాకు తెలుసు. మీతో కలిసి నడవడానికి, మీ సమస్యలను పరిష్కరించడానికి, మీకు పూర్తి అండగా ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నా. రాష్ట్ర ఆర్థిక సౌధానికి మూల స్తంభం.. వ్యవసాయ రంగమే. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య రంగాలు రాష్ట్ర జీఎస్‌డీపీలో 35శాతం వరకు వాటా అందిస్తూ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపిస్తున్నాయి. 2047 నాటికి ప్రజల తలసరి ఆదాయం రూ.55 లక్షలుగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో భాగంగా వ్యవసాయం, అనుబంధ రంగాల్లో సగటున ఏడాదికి 15% వృద్ధి రేటు సాధించాలని నిర్దేశించుకున్నాం. రానున్న ఐదేళ్లలో రైతును రాజును చేసేందుకు ఐదు విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే దిశగా.. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం.సమాజంలో నేడు మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాలి. పంటల మార్పిడి పాటించాలి. రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి వాటికి మళ్లీ డిమాండ్ వచ్చింది. చిరుధాన్యాల సాగు మరింత పెరగాలి. వాతావరణ మార్పులు తట్టుకునే పరిష్కార మార్గంగా ప్రకృతి వ్యవసాయాన్ని పెద్దఎత్తున అవలంబించాలి. ఎస్సీ, ఎస్టీ రైతులకు బిందు సేద్యంపై.. గత ప్రభుత్వం రద్దుచేసిన 100శాతం సబ్సిడీని పునరుద్ధరించాం. ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో పదెకరాలలోపు రైతులకు గత ప్రభుత్వం సబ్సిడీ తగ్గిస్తే.. దాన్ని 90 శాతానికి పెంచాం. యంత్రాలు, టెక్నాలజీ వాడకంతో వ్యవసాయంలో పెట్టుబడి వ్యయం తగ్గుతుంది. వ్యక్తిగతంగా రైతులకు యంత్రాలు సరఫరా చేస్తున్నాం. కిసాన్ డ్రోన్ సేవలు అందిస్తోంది.

## ఏఐ సద్వినియోగానికి
# ప్రపంచ కూటమి అవసరం

(మొదటి పేజీ తరువాయి)

కేవలం ఆ ర్థిక లావాదేవీలతోనే సాగరాదని పిలుపు నిచ్చా రు. ఈ సందర్భంగా ఆయన ఎఐ ఇతర ఐటి వైపరీత్య లక్షణాల ఆటకట్టుకు అత్యవసరంగా గ్లోబ ల్ కూటమి అవసరం అని కోరారు. టెక్నాలజీ విధానాలు కేవలం జాతీయం దేశాల పరిమితం కాకుండా అవి గ్లోబల్ కావల్సి ఉంటుందన్నారు. వినూత్న ఆవిష్కరణలు కేవలం పరిమితం, కొం దరికే సొంతం కాకుండా అవి బహిరంగ టెక్ వ నరుగా మారాల్సి ఉందని కోరారు. ఇప్పటికే త మ దేశం ఈ విస్తృత విధానంతోనే ముందుకు సాగుతోందని వివరించారు. ఇండియన్ టెక్నాల జీ పర్యావరణ వ్యవస్థ దీనిని అనుసంధానం చే సుకుని ఉందని, ఈ క్రమంలో ప్రజలకు బహుళ ప్రయోజనాలు దక్కుతున్నాయని తెలిపారుఅం తరిక్ష రంగం మొదలుకుని ఎఐ వరకూ డిజిటల్ చెల్లింపుల దాకా ఇదే పంథా ఉందన్నారు. డిజిట ల్ పేమెంట్స్‌లో భారత్ గ్లోబల్ స్థాయిలో అగ్రదశలో ఉందని తెలిపారు. ప్రధానమైన ఖనిజాలు, పనివిధానాలు, ఎఐ ఇతర విషయాలలో అందర కి సరైన న్యాయం, భవిత అనే ఇతివృత్తంతో ఈ సెషన్ జరిగింది. ఎఐ రాకను కాదనలేమం అయి తే ఇది మానవాళికి ఉపయుక్తం అంతకు మించి మేలు చేసేదిగా ఉండాల్సిందే. , దుర్వినియోగం అరికట్టాల్సిందే. ఇందుకు అంతా ఏకాభిప్రాయంతో కట్టడికి తగు వ్యవస్థను ఏర్పాటు చేసుకోవల్సి ఉందని తెలిపారు. ఎఐను కొన్ని నిర్థిష్ట మౌ లిక సూత్రాల పరిధిలోనే వాడుకోవల్సి ఉంటుం ది. సమర్థవంతమైన మానవ పర్యవేక్షణ, డిజైన్‌పరంగా సెఫ్టీ, పారదర్శకత, డీప్ ఫేక్, క్రైమ్, ఉగ్రవాద చర్యలలో దీని వాడకం లేకుండా చూడటం వంటివి అత్యవసరం అని పిలుపు నిచ్చారు. అన్నింటికీ మించి ఎఐతో మానవ సమర్థత , ఫలితం పెరగాల్సిందే. మానవ శక్తి ఇనుమడించాల్సిందే అయితే ఎఐని ఏ విధంగా ఏ స్థాయిలో వాడుకోవల్సిందనే తుది నిర్ణయాధికారం మానవుడిదే అయి ఉండాలి. అది కూడా సమగ్ర గ్లోబల్ కట్టుబాట్ల పరిధిలో ఉండాలని స్పష్టం చేశారు. ఇది ఎఐ కాలం ,ఈ క్రమంలో మన దృక్పథంలో మార్పు అవసరం, ఇప్పటి ఉద్యోగాల అవసరం అనే ఆలోచన క్రమేపీ రేపటి సమర్థవంతమైన అవకాశాల దిశకు మారాల్సి ఉంటుందని. ఉద్యోగ నిర్వహణ నుంచి ఉద్యోగ ఉపాధి సృష్టి దశకు దారితీయాల్సిందే అన్నారు. ఐరాస భద్రతా మండలి సంస్కరణలు ఇప్పుడు అత్యవసరం, ఐచ్ఛికం కావని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. మండలిలో ఇప్పటి భౌగోళిక, సామాజిక ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేర్పులు జరగాల్సిందే అన్నారు. దక్షిణాఫ్రికాలో జి 20 సదస్సు నేపథ్యంలోనే జరిగిన ఇండియా బ్రెజిల్ దక్షిణాఫ్రికా (ఐబిఎస్ఎ) దేశాధినేతల సదస్సులో ప్రధాని ప్రసంగించారు. ప్రస్తుత విభజిత, భిన్నాభిప్రాయాల ప్రపంచంలో ఈ వేదిక ప్రత్యామ్నాయ రీతిలో ఐక్యతా, సహకారం, మానవతా సందేశం బలీయంగా విన్పిస్తుందన్నారు. ఈ సదస్సుకు హాజరయిన దక్షిణాఫ్రికా నేత సైరిల్ రమాఫోసా, బ్రెజిల్ అధ్యక్షులు లూలా డా సిల్వాలను ఉద్దేశించి మాట్లాడుతూ ఐబిఎస్ఎను మరింతగా వ్యవస్థీకృతం చేయాల్సి ఉందని పిలుపు నిచ్చారు. మూడు సభ్య దేశాల మధ్య మరింత సహకారం అవసరం అన్నారు. భద్రతా మండలి విస్తృతి ద్వారా ప్రపంచానికి సరైన సందేశం వెలువరించాల్సిన అత్యవసర పరిస్థితి ఉందని ఈ నేపథ్యంలో ఆయన భారత్‌కు మండలిలో చోటు గురించి పరోక్షంగా తమ వాదన విన్పించారు. భారత్ దక్షిణాఫ్రికా మధ్య స్నేహ బంధాలను పలు కీలక రంగాలలో మరింత పటిష్టం చేసుకోవల్సి ఉందని తెలిపారు. ఇందుకు దక్షిణాఫ్రికా నేత సానుకూలంగా స్పందించారు.



## చరిత్ర సృష్టించిన భారత మహిళలు..

(మొదటి పేజీ తరువాయి)

నేపాల్ జట్టు 114 పరుగులు మాత్రమే చేయగలిగింది. అనంతరం 115 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు, కేవలం 12.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఖులా షరీర్ 27 బంతుల్లో 4 ఫోర్లతో అజేయంగా 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.నవంబర్ 11న ఢిల్లీలో ప్రారంభమైన ఈ టోర్నీలో భారత్, నేపాల్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, శ్రీలంక, అమెరికా జట్లు పాల్గొన్నాయి. సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై 9 వికెట్ల తేడాతో గెలిచి భారత్ ఫైనల్‌కు చేరింది. ఈ చారిత్రక విజయం దేశంలో అంధుల క్రికెట్‌కు మరింత గుర్తింపు, ప్రోత్సాహం లభించడానికి మార్గం సుగమం చేస్తుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.

# నేడు సుప్రీంకోర్టుకు కొత్త సీజే...

**భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్**

**న్యూఢిల్లీ,23(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత న్యాయవ్యవస్థలో ఒక నూతన అధ్యాయానికి తెరలేవనుంది. సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రస్తుత సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆదివారం పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో, ఆయన స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నియామకానికి సంబంధించిన ప్రక్రియ అక్టోబర్ 30న పూర్తయింది. ఆయన ఈ పదవిలో 2027 ఫిబ్రవరి 9 వరకు, అంటే సుమారు 15 నెలల పాటు కొనసాగుతారు. తన కెరీర్‌లో అనేక చరిత్రాత్మక, సంచలనాత్మక తీర్పులలో భాగస్వామి అయిన జస్టిస్ సూర్యకాంత్ నియామకంపై న్యాయవర్గాల్లో ఆసక్తి నెలకొంది.**సాధారణ కుటుంబం నుంచి అత్యున్నత స్థాయికి..!**జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హర్యానాలోని హిసార్ జిల్లాకు చెందిన ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు. తన న్యాయవాద వృత్తిని హిసార్ జిల్లా కోర్టులోనే ప్రారంభించి, ఆ తర్వాత పంజాబ్, హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. అంచెలంచెలుగా ఎదుగుతూ 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అక్కడి నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. రాజ్యాంగపరమైన అంశాలు, పౌర స్వేచ్ఛ, ఎన్నికల సంస్కరణలు, లింగ సమానత్వం వంటి అనేక కీలక కేసుల విచారణలో ఆయన తనదైన ముద్ర వేశారు.

# గ్లోబల్ సమ్మిట్‌కు
## అంతర్జాతీయ స్థాయి ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఉండాలని, ఏ లోటూ రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ సదస్సుకు వివిధ దేశాల రాయబారులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతినిధులు హాజరవుతున్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భద్రతా ఏర్పాట్లు అత్యంత కట్టుదిట్టంగా ఉండాలని, పాసులు లేనివారిని ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించవద్దని సీఎం సూచించారు. వాహనాల పార్కింగ్ కోసం విశాలమైన ఏర్పాట్లు చేయాలని పోలీసులకు దిశానిర్దేశం చేశారు. భద్రతా సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు కూడా తగిన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న ఈ సదస్సును ఓ పండుగలా నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ప్రభుత్వ విజయాలను ప్రదర్శించేందుకు ఫ్యూచర్ సిటీలో భారీ వేదికను ఏర్పాటు చేయాలన్నారు. సదస్సు మొదటి రోజు (డిసెంబర్ 8న) ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తామని, రెండో రోజు (డిసెంబర్ 9న) తెలంగాణ భవిష్యత్ ప్రణాళికలతో కూడిన 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేస్తామని తెలిపారు.2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ఆ దిశగా ఈ సదస్సు కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు.

# ఏజెన్సీ పేరుతో రద్దు చేసిన సోసైటీలను తక్షణమే పునరుద్దరణ చేయాలి

**సర్వాయి పాపన్నా గౌడ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి**

**ఈనెల 28న చలో సూర్యాపేట రణభేరి బహిరంగ సభను జయప్రదం చేయండి**



**ములుగు జిల్లా, నవంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండల కేంద్రంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ మండల అధ్యక్షులు రుద్ర బోయిన మల్లేష్ గౌడ్ కార్యదర్శి వత్స వాయి సారయ్య గౌడ్ బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరణ చేసిన కల్లు గీత కార్మికులు గోవిందరావుపేట ఏజెన్సీ పేరుతో గత 25 సంవత్సరాలనుండి రద్దు చేయబడిన కల్లు గీత సోసైటీ లను తక్షణమే పునరుద్దరణ చేసి కల్లు గీత కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలనీ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ మండల అధ్యక్షులు రుద్రబోయిన మల్లేష్ గౌడ్ కార్యదర్శి వచ్చావాయి సారయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు ఆదివారం గోవిందరావుపేట తాటి వనం లో సోసైటీ అధ్యక్షులు కాసగాని స్వామి గౌడ్ అధ్యక్షతన గీతన్న రణభేరి పోస్టర్ల ను ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా హాజరైన బుర్ర శ్రీనివాస్ గౌడ్ మల్లేష్ గౌడ్ వత్సవాయి సారయ్య గౌడ్ లు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్నాకల్లు గీత కార్మికుల సంక్షేమం కోసం ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు కల్లు గీత కార్మికుల కు ఎన్నికలముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ ఈనెల 28 న కల్లు గీత రణభేరి పేరుతో సూర్యాపేట లో కేజీకేస్ రాష్ట్ర 4 వ బహిరంగ జరుగుతుందని దీనికి గోవిందరావు పేట మండలం నుండి ఇంటికో గౌడ్ ఊరికో వాహనం తో కదిలి రావాలని వారు గీత కార్మికుల కు పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమం లో సంఘం సీనియర్ నాయకులు కాసగాని బిక్షం గౌడ్ మండల ఉపాధ్యక్షుడు మేరుగుసుధాకర్ గౌడ్ కొండ వీరేషం గౌడ్ బండపెల్లి సాంబయ్య గౌడ్ వేముల కృష్ణ గౌడ్ బుస్సాపూర్ సోసైటీ అధ్యక్షులు రాజుగౌడ్ బొమ్మగాని జగదీశ్వర్ గౌడ్ జక్కు వేణుగోపాల్ గౌడ్ చిదురాల దుర్గ ప్రసాద్ గౌడ్ చంద్రయ్య గౌడ్ గుండేటి రాజుగౌడ్ సారి బాబుగౌడ్ మిట్ట ఉప్పలయ్య గౌడ్ తో పాటు 30 మంది గీత కార్మికులు పాల్గొన్నారు

# ప్రతి విద్యార్థి ఆదర్శంగా ఎదగాలి










**వైఫల్యాలు లేకుండా గొప్ప స్థానానికి ఎదిగిన వ్యక్తులు అరుదు**

**వైఫల్యం నుంచి పాఠాలు నేర్చుకుంటూ నైపుణ్యాలను ఇంప్రూవ్ చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**మనం ఎంచుకున్న రంగాలలో నిష్ణాతులవ్వాలి**

**వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకుంటే విజయం సాధ్యం**

**ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ఎన్.సి.సి డే వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుని, ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా ప్రతి విద్యార్థి ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన ఎన్.సి.సి డే వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఎన్.సి.సి డే వేడుకలలో పాల్గొని అద్భుతంగా నృత్య ప్రదర్శనలు చేసిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. 20 లక్షలకు పైగా యువత సభ్యత్వంతో ఎన్.సి.సి సంస్థ పని చేస్తుందని, ఇందులో భాగస్వామ్యం కావడం విద్యార్థుల అదృష్టమని అన్నారు. క్రమశిక్షణ, దేశం గొప్పతనం, దేశానికి మనం ఎలా ఉపయోగపడాలి అనే భావన విద్యార్థులలో ఎన్.సి.సి ప్రేరేపిస్తుందని, జీవితం ఉత్తమంగా గడిపేందుకు అవసరమైన జీవన నైపుణ్యాలు ఎన్.సి.సి. సంస్థ విద్యార్థులకు నేర్పిస్తుందని అన్నారు. విజయం కోసం మాత్రమే పని చేస్తే మంచి ఫలితాలు రావని, మనం చేసే ప్రతి పని అద్భుతంగా చేసినప్పుడు ఆటోమేటిక్ గా విజయవంతం అవుతామని అన్నారు. మనం చేసే ప్రతి పనిలో 100 శాతం మనం ఎఫర్ట్ పెట్టాలని అన్నారు. వైఫల్యాలు లేకుండా గొప్ప స్థానానికి ఎదిగిన వ్యక్తులు మనకు సమాజంలో ఎవరూ కనబడరని, వైఫల్యాల నుంచి నేర్చుకున్న పాఠాలు సరి చేసుకుంటూ పనిచేస్తే విజయం సాధిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని పెట్టుకొని, దానిని సాధించే దిశగా కృషి చేయాలని అన్నారు.2047 నాటికి అభివృద్ధి చెందిన భారత దేశంగా తీర్చిదిద్దాలని, ప్రభుత్వం వికసిత్ భారత్ కార్యక్రమం చేపట్టిందని, యువత తమవద్ద అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే గొప్ప ఫలితాలు సాధిస్తారని కలెక్టర్ తెలిపారు.చిన్నతనం నుంచి ఒక మంచి ఐఏఎస్ కావాలని తన లక్ష్యాన్ని 5వ అటెంప్ట్ లో సాధించానని, నాలుగు సార్లు వైఫల్యం చెందిన నిరుత్సాహ పడకుండా చేసిన తప్పులను సరి చేసుకుంటూ లక్ష్యం వైపు ప్రయాణం కొనసాగించడం వల్లే ఆల్ ఇండియా టాపర్ వన్ గా సివిల్స్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించానని అన్నారు. వైఫల్యంతో జీవితం ముగిసిపోదని, ప్రతి వైఫల్యం నుంచి పాఠాలు నేర్చుకుంటూ మన నైపుణ్యాలను ఇంప్రూవ్ చేసుకుంటూ పనిచేస్తే మంచి విజయం సాధిస్తామని అన్నారు. మనం ఎంచుకున్న రంగంలో నిష్ణాతులుగా తయారు కావాలని, తల్లి దండ్రుల ఆశలను నెరవేర్చే దిశగా ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో ఇతరులకు ఆదర్శంగా నిలిచే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అంతకుముందు విద్యార్థులు చేసిన సామాజిక ప్రదర్శనలు అందరిని ఆలోచనలు తట్టిలేపాయి. దేశభక్తి గీతాలతో చేసిన పలురకాల నృతాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి. కమాండెంట్ నవీన్ యాదవ్, ఎస్.కె. భద్ర, పలు విద్యాసంస్థ నిర్వాహకులు రవిమారుతి, పార్వతీ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి ఆధునిక, సాంకేతిక కాలంలోను కళలను బ్రతికించాలి









**జిల్లా కలెక్టర్ అనుదుప్ దురిశెట్టి**

**యువతరాన్ని భాగస్వామ్యం చేసి సంస్కృతి, ఇతిహాసాలపై దృష్టి సారించాలి**

**100వ నెల నెలా - వెన్నెల అభ్యుదయ సాంస్కృతిక కదంబ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నెల - నెలా వెన్నెల లాంటి కార్యక్రమాల్లో యువతరాన్ని భాగస్వామ్యం చేసి సంస్కృతి, ఇతిహాసాలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం లో నిర్వహించిన 100వ నెల నెలా వెన్నెల అభ్యుదయ సాంస్కృతిక కదంబ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... ప్రస్తుత సాంకేతక కాలంలోను మనుషులు ప్రదర్శించే కళలను బ్రతికించాలని అన్నారు. ఏఐ వీడియో జనరేషన్ లో కూడా ఖమ్మం కళలతో ఆలరిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. మొబైల్, టీవీలు వచ్చిన తర్వాత మన సంస్కృతి, మన ఇతిహాసాల నాటికలు పై దృష్టి తగ్గిపోతుందని, వాటి పరిరక్షణకు భవిష్యత్తులో మరింత మందిని భాగస్వామ్యం చేస్తూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఇతిహాసం తెలిసిన జనాభా అధికంగా ఉందని, దేశ ఇతిహాసాన్ని సంరక్షించే బాధ్యత కూడా మన పైన ఉందని అన్నారు. మొబైల్ ఫోన్ లో యూట్యూబ్, రీల్స్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని తగ్గించి, ప్రత్యేక్షంగా నిర్వహించే నెల-నెలా వెన్నెల వంటి కార్యక్రమాలకు మనతో పాటు మన ఇంటిలోని యువతరాన్ని కూడా తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు. కళలను ప్రోత్సహించాలని అందుకు ఖమ్మం శ్రీ భక్త రాందాసు కళాక్షేత్రాన్ని ఆధునికరించి సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. కార్యక్రమానికి ముందు కలెక్టర్ అందెశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పది సంవత్సరాలుగా నాటకాలను నిరంతరం నడిపిస్తూ నెల నెల వెన్నెల కార్యక్రమ నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. నెల నెలా వెన్నెల పేరు బాగుందని ప్రశంసించారు. కీర్తిశేషులు నాగబత్తిని మాలతి జీవిత సాఫల్య పురస్కారాలను డివిఎస్ నారాయణ బీరెల్లి సత్యం కు కలెక్టర్ అందజేశారు. అనంతరం చైతన్య కళాభారతి సమర్పించి, ప్రదర్శించిన చీకటి పువ్వు నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది. ప్రారంభం నుండి పూర్తిగా నాటికను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తిలకించారు. కళాకారులు తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమంలో నాగబత్తిని రవి, నాగబత్తిని రాజాచైతన్య, మోటమర్రి జగన్మోహన్ రావు, అన్నా బత్తుల సుబ్రహ్మణ్య కుమార్, వేల్పుల విజేత, కోన జనార్ధన్ రావు, కమర్తపు మురళి, రాపర్తి శరత్, ఈశ్వరప్రగడ రంగనాథ్, కళాభిమానులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడే ప్రభుత్వ సారే చీరల పంపిణి



**కల్లూరు, నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమల్లో భాగంగా కల్లూరు, తల్లాడ మండలాల ఆడబిడ్డలకు గౌరవంగా ప్రభుత్వ సారే చీరల పంపిణీ కార్యక్రమంను సోమవారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాఘమై దయానంద్ వారిచే ప్రారంభించడం జరుగుతుందని కల్లూరు ఏపీఎం అశోకరాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ.. ఉదయం 11 గంటలకు వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమం ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ పాల్గొంటారని, విశిష్ట అతిథులు జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లు, కల్లూరు సబ్ కలెక్టర్, డిఆర్డిఓ, మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఆత్మీయులైన మీ అందరికీ ఇదే మా ఆహ్వానంగా భావించి ఈ కార్యక్రమానికి తప్పక విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

# సమాజ సంఘటనలే నా కథలకు ఆధారం: కవి ఆవుల పోతురాజు



**సత్తుపల్లి, నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నా కుటుంబ నేపథ్యం, సమాజంలో చూసిన సంఘటనల ఆధారంగా కథలు రాసానని 'నాన్నే నాహీరో' పుస్తకాన్ని రాసిన బాలకవి ఆవుల పోతురాజు అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు హైదరాబాదులో ఆదివారం జరిగిన కోడూరు శాంతమ్మ స్మారక బాలల సాంస్కృతికోత్సవంలో పోతురాజు బాల అతిధిగా, పుస్తక రచయితగా పాల్గొని మాట్లాడారు. సత్తుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పోతురాజు మాట్లాడుతూ.. పేదరికంలో పుట్టిన తనకు సమాజంలోని సంఘటనలు కథలు రాసేలా ప్రొత్సహించాయని చెప్పారు. బాలల సాంస్కృతికోత్సవంలో భాగంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉభయ తెలుగు రాష్ట్రాల పరిధిలో పుస్తకాలు రాసిన తొమ్మిది మంది బాల కవులలో ఒకరిగా ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నుండి పోతురాజు పాల్గొని బాల కవుల సదస్సులో ప్రసంగించారు. ఈ సందర్భంగా పోతురాజు ను తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్ష, కార్యదర్శులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, జె.చెన్నయ్య, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ప్రత్తిపాక మోహన్, నిర్వాహకులు గరిపెల్లి అశోక్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మధుసూదన రాజు, తెలుగు ఉపాధ్యాయిని రమాదేవి, వెంకటాచార్యులు పాల్గొన్నారు.


# మంత్రి తుమ్మలను కలిసిన దీపక్ చౌదరి

**• ఖమ్మం నగర నూతన అధ్యక్షులుగా ఎన్నికైన దీపక్ చౌదరిని శాలువతో సత్కరించిన మంత్రి**



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన దీపక్ చౌదరి ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శాలువతో దీపక్ చౌదరిని సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన వ్యక్తిని కాపాడిన 108 సిబ్బంది



**సత్తుపల్లి, నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :**సత్తుపల్లి మండలం చెరుకుపల్లి వద్ద రోడ్డు దాటుతున్న కొరసా భారత్ గొర్రెను ఢీకొని గాయాల పాలైన సంఘటన ఆదివారం జరిగింది. ఈ ప్రమాదంలోగొర్రె అక్కడికక్కడే మృతి చెందగా గ్రామస్తులు 108కి సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ పైలెట్ ఏకాంత్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని గాయాల పాలైన భారత్ కు 108 అంబులెన్స్ లోనే చికిత్స అందిస్తూ మెరుగైన వైద్యం కోసం సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించిన సిబ్బందిని 108 సర్వీస్ ఖమ్మం జిల్లా మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్,మూడు జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ అభినందించారు.

## అయ్యప్ప స్వాముల ఇరుముడిలో కొండపల్లి బ్రదర్స్

● భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అన్న ప్రసాదం



**కల్లూరు, నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలో పేరువంచ, ముగ్గు వెంకటాపురం గ్రామ పంచాయితీలలో సుమారుగా 60 మంది మాలధారణ చేయగా నియమ నిబంధనలతో నలభై ఒక్కరోజు దీక్ష పూర్తి చేసుకొని పేరువంచ అయ్యప్ప స్వాములు, అభయ ఆంజనేయ స్వామి, స్థానిక రామాలయంలో 40 మంది అయ్యప్ప స్వాములు దీక్ష ఇరుముడి కార్యక్రమం భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముగ్గు వెంకటాపురం రామాలయం వద్ద 20మంది అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ఇరుముడి కార్యక్రమంలో పేరువంచ మాజీ ఎంపీటీసీ కొండపల్లి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కొండపల్లి రాధాకృష్ణ పేరువంచ, ముగ్గు వెంకటాపురం గ్రామాలలో స్వాములకు, భక్తులకు ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభించి, అన్న ప్రసాద కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిట్టల విశ్వనాథం, చిలకా మునుబాబు, రామకృష్ణ భక్తులు పాల్గొన్నారు.

## మహా పడిపూజలో ఐడిసి ఛైర్మెన్ మువ్వా





**సత్తుపల్లి, నవంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పట్టణంలో కల్పతరు రోడ్ నందు కూసంపూడి మధు సుధన్ రావు స్వామి ఇంటివద్ద అయ్యప్ప స్వాములు ఆదివారం నిర్వహించిన మహా పడిపూజలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొనడం జరిగినది.

## గంగాధర మండల ఆర్యవైశ్య నూతన అధ్యక్ష ప్రమాణ స్వీకారం



**గంగాధర నవంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మండలంలోని మధురానగర్ లో గంగాధర మండల ఆర్యవైశ్య నూతన అధ్యక్షుడిగా విశ్వనాథం నాగరాజు, ఉపాధ్యక్షుడు గుండా రమేష్, ప్రధాన కార్యదర్శి తంశెట్టిరాజు, కోశాధికారి విశ్వనాథం రమేష్. వైశ్య సేవాదళ్ అధ్యక్షుడు రేగురి కరుణాకర్ మరియు పాలకవర్గం ఎన్నుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కన్నా కృష్ణ,జిల్లా కోశాధికారి పడకంటి శ్రీనివాస్, వర్తక సంఘం అధ్యక్షుడు, వాసవి సేవాదళ్ అధ్యక్షులు ఎలగందుల మునిందర్, వాసవి సేవాదళ్ ఉప అధ్యక్షుడు పోకల లక్ష్మీనారాయణ,కిసాన్ నగర్ అధ్యక్షులు దొంతుల మనోహర్, వాసవి సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సముద్రాల అంజనీ ప్రసాద్ గంగాధర గౌరవ అధ్యక్షులు పడకంటి శ్రీనివాస్, విశ్వనాథం రాములు, నలుమాచు హరి కిషన్ మరియు వైశ్య సేవాదళ్ గౌరవ అధ్యక్షులు దొంతుల వేణుగోపాల్ మరియు గంగాధర మండల ఆర్యవైశ్య సోదరులందరూ పాల్గొన్నారు.

# మానేరు చెక్ డ్యామ్ నాసిరకం కాంట్రాక్టు పనులతో కూలిందా..?



- ఇసుక మాఫియా కుట్ర చేసిందా....? విచారణ జరిపి నిగ్గు తేల్చాలి....?
- శంభునపల్లె చెక్ డ్యాం కూల్చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- ఇసుక మాఫియా అరాచకాలపై సమగ్ర విచారణ చేపట్టాలి..
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...





**జమ్మికుంట,నవంబర్23(పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట మండలంలోని గుంపుల– శంభునపల్లి వాగుపై నిర్మించిన మానేరు చెక్ డ్యామ్ కాంట్రాక్టర్ నాసిరకం పనుల వల్ల కూలిందా..? ఇసుక మాఫియా తమ వ్యాపారానికి అడ్డుగా చెక్ డ్యాం ఉందని కూల్చి వేసిందా ..? అనే విషయంపై నిజా లను నిగ్గు తేల్చాలని, ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకొని , అట్టి వారిపై క్రిమినల్ యాక్ట్ పెట్టాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. – శంభునపల్లి – గుంపుల చెక్ డ్యామ్ ను గుర్తుతెలియని దుండగులు కూల్చిన నేపథ్యంలో గంగాడి కృష్ణారెడ్డి ఆదివారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి చెక్ డ్యాం ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంభునపల్లి – గుంపుల వాగుపై నిర్మించిన చెక్ డ్యాం ప్రారంభానికి ముందే కూల్చివేయడంతో ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. అసలు చెక్ డ్యాం కాంట్రాక్టర్ నాసిరకం పనుల వల్ల కూలిందా, లేకపోతే సంఘవిద్రోహులు కూల్చి వేశారా అనే విషయంపై సమగ్ర విచారణ జరిపి పీ డి యాక్ట్ పెట్టాలి. కాంట్రాక్టర్ తప్పిదం వల్ల చెక్ డ్యామ్ కూలితే ఆ కాంట్రాక్టర్ను బ్లాక్ లిస్టులో పెట్టి, ఆయనపై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అట్టి పనుల రూపాయలను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఇసుక కోసం చెక్ డ్యాం బ్లాస్ట్ చేశారని ఆరోపణలు వినిపిస్తున్నందున ఇక్కడి ప్రాంతంలోని ఇసుక మాఫియా అరాచకాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. చెక్ డ్యాం కూలిపోవడంతో ఇక్కడి ప్రాంతంలోని అనేక గ్రామాల వ్యవసాయం పంటల సాగునీరు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం వారన్నారు. చెక్ డ్యాం కూలిపోవడంతో ఆయా ప్రాంతాలలో వేల ఎకరాలకు అవసరమైన సాగునీటిసరఫరా నిలిచిపోయిందని తెలిపారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన మానేరు చెక్ డ్యాం ను కూల్చాల్సిన అవసరం ఎవరికుంది..? కూల్చాలనే ఆలోచన ఎందుకు వచ్చింది..? ఎవరికి ఈ ధైర్యం ఉంది ..? అనే అంశాలపై లోతుగా విచారణ జరపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఘటనపై నీటిపారుదల శాఖ, రెవెన్యూ, పోలీసు అధికారులు తక్షణం రంగంలోకి దిగి సమగ్ర దర్యాప్తు, విచారణ జరిపి దుండగులపై కఠిన చర్యలు చేపట్టి చెక్ డ్యామ్ ను పునర్నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి బిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, కొలకాని కొలకాని రాజు ,బత్తిని నరేష్, తూర్పాటి రాజు, రాముడి ఆదిరెడ్డి, రావుల సంపత్, మేడిపల్లి సంపత్, సమ్మిండ్ల విజేందర్, బచ్చు శివకుమార్, కొండల్ రెడ్డి, పొన్నగంటి రవికుమార్, రమణాకర్ రెడ్డి, సమ్మయ్య, హరీష్, సత్తయ్య, తిరుపతి, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్, విజయ్, ప్రభాకర్, పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన మహాత్మా నగర్...

● శ్రీ విద్యారణ్య భారతి స్వామి కరకమలములతో ఘనంగా యంత్ర , ప్రాణ ప్రతిష్ట వేడుక ● ప్రతిష్ట మహోత్సవానికి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు... కిక్కిరిసిన దేవాలయం...







**తిమ్మాపూర్,నవంబర్23(పిసిడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలంలోని మహాత్మా నగర్ గ్రామంలో ఆదివారం రోజున శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ అయ్యప్ప నామస్మరణతో మహాత్మా నగర్ గ్రామము మార్మోగింది. శ్రీ అయ్యప్ప దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో భాగంగా గత రెండు రోజుల నుండి వేదమూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని, గురుస్వామి కావేటి పరమేశ్వర స్వామి ల మార్గనిర్దేశం, పర్యవేక్షణలో వేద పండితుల మంత్రోచ్చారణలతో, హెూమ యజ్ఞాది పూజా కార్యక్రమాలను శాస్త్రోత్తకంగా నిర్వహించారు. దేవాలయ స్థాపనలో భాగంగా శ్రీ శ్రీ హరి హర పుత్ర ధర్మ శాస్తా (అయ్యప్పస్వామి), గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ దేవత విగ్రహాల ప్రతిష్ట లతోపాటు శిఖరధ్వజ , మహాకుంభాభిషేక మహెూత్సవ కార్యక్రమాలు ఆదివారం రోజున కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం రోజున ఉదయం ఎనిమిదిన్నర గంటల నుండి స్వస్తి వాచనము, పాపితా దేవతా పూజలు, ప్రసాద వ్యాసము, బ్రహ్మ శిల సంస్కారము, రత్న న్యాస, దాతు న్యాస, బీజ న్యాసములు, మకర లగ్న శుభాంశమునందు సమయం ఉదయం 10.20 నిమిషాలకు శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి సువర్ణ కరకమలములతో యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కళాన్యాసములు , శాంతి పౌష్టిక, యంత్ర వాహనములు, జయాది హెూమము, బలి ప్రధానము, పూర్ణాహుతి, మహా కుంభాభిషేకం, అలంకరణ, హారతి, మంత్రపుష్పమలను చేపట్టారు . సాయంత్రం 6 గంటలకు మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతిష్టాపన మహెూత్సవ వేడుకల్లో పాల్గొనడానికి కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు, అయ్యప్ప స్వాముల తో దేవాలయ ప్రాంగణంకిటకిటలాడింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు, అయ్యప్ప స్వాములు దేవాలయంలో కొలువుదీరిన శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ విద్యారణ్య భారతి స్వామి భక్తులకు తీర్థ, ప్రసాదాలు, ఆశీస్సులు అందించారు. ప్రతిష్టాపన మహెూత్సవ వేడుకలకు హాజరైన భక్తుల కోసం అలుగునూర్ ఉన్నతి ఫంక్షన్ హాల్ యాజమాన్యం మూడు రోజులుగా దేవాలయంలో అన్న ప్రసాద వితరణ చేశారు.



## నూతన డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యంకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు..



**కరీంనగర్ టౌన్ నవంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా నియమితులైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి నేడు జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే నివాసంలో చిత్రపటం అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఎన్.ఎస్.యు.ఐ, యూత్ కాంగ్రెస్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నేతగా పనిచేసిన మేడిపల్లి సత్యం అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొంది, ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ మేడిపల్లి సత్యం చొప్పదండి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండడమే కాకుండా నియోజకవర్గ కార్యకర్తల కష్టసుఖాలను పంచుకోవడంలో ముందుంటున్నాడుకాంగ్రెస్ పార్టీ యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ పెద్దలందరి ఆశీస్సులతో ఈరోజు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్, కాంగ్రెస్ నాయకులు నూనె గోపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్, గంగాధర మండల కాంగ్రెస్ అధ్యక్షులు పురుమళ్ళ మనోహర్, కోల ప్రభాకర్, బైరిశెట్టి సంపత్, కుంభాల రాజకుమార్, దొంతి గోపి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు గొప్ప వరం: ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాఘమై దయానంద్





**సత్తుపల్లి, నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పేద బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి సహాయనిధి గొప్పవరం లాంటిదని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలం కు చెందిన మొత్తం 114 లబ్ధిదారులకు రూ. 35,79,500 విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అందజేశారు. సత్తుపల్లి పట్టణంకు చెందిన 20 మంది లబ్ధిదారులకు రూ. 6,26,500 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, సత్తుపల్లి మండలంకు చెందిన మొత్తం 31మంది లబ్ధిదారులకు రూ. 9,42,000 విలువ గల చెక్కులు, వేంసూరు మండలంకు చెందిన 29 మంది లబ్ధిదారులకు రూ. 11,54,500 విలువగల చెక్కులు, పెనుబల్లి మండలంకు చెందిన మొత్తం 33 మంది లబ్ధిదారులకు రూ. 10,78,000 విలువ గల చెక్కులను అందజేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గురించి లబ్ధిదారులకు, ప్రజలకు వివరించినారు. అనంతరం గంగారంలో వాసు గార్డెన్స్ లో సీనియర్ నాయకులు దొడ్డ శ్రీను మనవడు ధార్విక్ రానా పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సత్తుపల్లి పట్టణ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలారాణి, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, తక్కెళ్ళ దుర్గాప్రసాద్, మండల యూత్ అధ్యక్షులు ఆలకుంట నరసింహారావు, ఏఎంసి వైస్ చైర్మన్ లు, డైరెకర్స్, సత్తుపల్లి పట్టణం, మండలం, పెనుబల్లి, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంక్ మెట్లకు ముళ్లకంచెలను ఏర్పాటు చేయండి

**● సమస్యలు ఉంటే కిందనే పరిష్కారం చేసుకోవాలి**

**● వాటర్ ట్యాంకులు ఎక్కి బెదిరించడం సరికాదు అంటున్న స్థానికులు?**



**తొర్రూర్ ప్రతినిధి, నవంబర్ 23(పిసీడబ్ల్యూ న్యూస్):** ఇంటింటికి మట్టి పొయ్యి అనే సామెత ఊరికే రాలేదు. తల్లిదండ్రులు సంపాదించిన సొమ్ము పై ఆధారపడటం సంపాదించిన దానిపై ఎన్నో ఆశలు పెట్టుకొని మాకు ఇంత సొమ్ము వస్తుందని ఆరాటపడే వాళ్ళు ఎందరో ఉన్నారు. తల్లిదండ్రులకు ఒక్కరే సంతానమైన ఇద్దరు లేదా ముగ్గురేనా సంపాదించిన సొమ్మును తనయులకు చెందలేదని చూసేవాళ్లే తప్ప పెంచి పోషించిన తల్లిదండ్రులను చివరిదాకా పోషించాలని ఆలోచన లేని వాళ్ళు ఎందరినో మనం చూస్తూనే ఉన్నాం. వృద్ధాప్యం రాగానే అనాధ శరణాలయంలో వదిలేయడం బస్టాండ్ లేదా రైల్వే స్టేషన్లో వదిలేయడం మనకెందుకు ఈ బాధలు ఎందుకు అనుకునే వాళ్లే తప్ప ఇంత సంపాదించి పెట్టినారు అని ఆలోచన లేకుండా పోతుంది ఈ రోజుల్లో. పూర్వకాలంలో ఉన్న ఎంతోమంది ఉమ్మడి కుటుంబాలు ఆదర్శంగా తీసుకుంటే కానీ ఇప్పుడు ఇప్పటి సమాజంలో ఎవరికి ఓపికలు లేక వారికున్న సమస్యల పరిష్కారం కోసం ఆత్మహత్యలకు దారి చూసుకోవటం సరికాదని కొందరు పరిశీలకులు భావిస్తున్నారు?. చెరువులో దూకడం, చెట్టుకు ఉరి వేసుకోవడం, వాటర్ ట్యాంకులు ఎక్కటం ఇలాంటివి చేయకుండా మామూలుగా పరిష్కరించుకోవాలి కానీ ఆత్మహత్యలకు పోతే ఎవరికి ప్రాణం నష్టం జరుగుతుందో ఒకసారి ఆలోచన చేసుకోవాలంటున్నారు. అనవసరమైన నిర్ణయాలు తీసుకోవడం వలన అటు పోలీసులకు సీటు అధికారులకు,స్థానికులకు ఇబ్బందులు కలిగించిన వారు అవతారని వాటర్ ట్యాంక్ పైకి ఎక్కితే సమస్యలు పరిష్కారం అవుతాయా అని స్థానికులు కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# చిన్నారి ప్రిన్సీని ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ



**తల్లాడ, నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామంలో బీసీ యువ నాయకులు కళ్లెం గోపాలరావు విజయలక్ష్మి దంపతుల కుమార్తె చిన్నారి శాన్విత ( ప్రిన్సీ ) 2 వ జన్మదిన వేడుకలు అన్నారుగూడెం గ్రామంలో వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావును కుటుంబ సభ్యులు ఆహ్వానించగా ఆయన కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉన్నతమైన విద్యనభ్యసించి ఉన్నత స్థితిలో జీవించాలని తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించి ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోపాలరావు నాకు చిరకాల మిత్రుడని ఆయన చేసే ప్రతి కార్యక్రమానికి నన్ను ఆప్యాయంగా ఆహ్వానిస్తాడని ఆయనకు నాపై ఉన్న అభిమానాన్ని నేనెప్పుడు మరచిపోలేనని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీసీ గౌడ సంఘ సీనియర్ నాయకులు బొమ్మగాని రామనాథం,పగిడి ప్రత్తి శ్రీను,మాగం వెంకటేశ్వర్లు, రాచబంటి వంశీ, పిచ్చయ్య, నాగేశ్వరరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్ జన్మదిన వేడుకలు



**రామడుగు, నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలో స్వేరో నెట్వర్క్ జిల్లా అధ్యక్షులు జెట్టిపల్లి అనిల్ కుమార్ స్వేరో ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించు కున్నారు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వేరోసు సీనియర్ నాయకులు కొంకటి శేఖర్ ఫిట్ ఇండియా ఫౌండేషన్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు,మాజీ వార్డు సభ్యులు ఎండీ.మొయిస్, పర్లపల్లి మనోజ్,కొంకటి శ్యామ్,జెట్టిపల్లి శ్రీనివాస్, సిరిగిరి జనార్ధన్,నాగి సూరజ్ ప్రజలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం చేయాలి: సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి



**హన్మకొండ,నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంట నష్టం జరిగి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించి రైతులకు న్యాయం చేయాలని హనుమకొండ జిల్లా సీపీఐ (ఎం) కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం హసన్ పర్తి మండల కేంద్రంలో సీపీఐ(ఎం) హసన్ పర్తి మండల కమిటీ సభ్యులు మంద సుచందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన అనూహ్య వర్షాలతో వడ్లు, పత్తి సహా అనేక పంటలు పూర్తిగా నష్టపోయి రైతులు తీవ్రమైన సంక్షోభంలోకి వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టాలతో రైతుల పరిస్థితి దయనీయంగా మారినా, ప్రభుత్వం మాత్రం సమస్యపై కనీస స్పందన చూపకపోవడం ఆక్షేపార్హమన్నారు. తడిసిపోయిన వడ్లు, పాడైన పత్తిని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేసి, రైతులకు నష్టపరిహారం ప్రకటించడం అత్యవసరం అని స్పష్టం చేశారు. రైతు కుటుంబాలు జీవనోపాధి కోల్పోతున్న సందర్భంలో ప్రభుత్వ నిర్లక్ష్యం మరింత అసహనానికి గురి చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే రైతుల హక్కుల కోసం సీపీఐ (ఎం) ఉగ్ర ఉద్యమాలకు సిద్ధమవుతుందని గాదె ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. రైతుల సమస్యల పరిష్కారానికి పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. హసన్ పర్తి మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, మండల కమిటీ సభ్యులు వేణు రజిత, పుల్ల అశోక్, వేలు సుమన్, నాంపల్లి మౌనిక తదితరులు హాజరయ్యారు.

# ప్రాణం ఉన్నప్పుడు చూడని అధికారులు కొట్టుకుపోయాక హడావుడి చేస్తారు

**● ఇరిగేషన్ డిఈ తీసిన కొలతలు మాయమయ్యాయా అంటున్న గ్రామస్తులు?.**

**● మళ్లీ వర్షాలు పడితే చెరువులో నీటి చుక్క మిగలదు.**





**తొర్రూర్ ప్రతినిధి, నవంబర్ 23(పిసీడబ్ల్యూ న్యూస్):** తండ్రి బతికున్నప్పుడు పెట్టని అన్నం మరణించాక చేస్తారు హడావుడి కొందరు తనయులు? అదే మాదిరిగా మారింది తొర్రూర్ మండల ఇరిగేషన్ డి ఈ పనితీరు అంటున్నారు గ్రామస్తులు?. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని గుర్తురు గ్రామం రామసముద్రం చెరువు ఈ మధ్యకాలంలో కురిసిన భారీ వర్షాలకు చెరువు కట్ట మధ్య భాగంలో కొంతమేరకు కొట్టుకుపోయిన విషయాన్ని మత్స్యకారులు మండల ఇరిగేషన్ డి ఈ దృష్టికి తీసుకువెళ్లామని పేర్కొన్నారు. అదే సమయంలో హడావుడిగా వచ్చిన డి ఈ మాత్రం కొలతలు తీసుకువెళ్లి రెండు నెలలు పూర్తి కావస్తున్న చెరువు కట్ట మరమ్మత్తులకు నోచుకోలేదని కట్ట పూర్తిగా కొట్టుకుపోయి నీటి చుక్క లేని సమయంలో హడావుడి చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గ్రామస్తులు. మత్తడి కింద బుంగ పడి గత కొన్ని సంవత్సరాలు నీరు వృధా పోతున్నాయ ని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ కూడా ఎవరూ పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని వచ్చే వేసవికాలం పంటకు నీరు అందక రైతులు వరి పొలాలను ఎండబెట్టుకోవడమే అవుతుందని మరోసారి వర్షాలు పడి చెరువు కట్ట అవకతవకలు ఏర్పడక ముందే మరమ్మతులు చేసి గ్రామ రైతులను ఆదుకోవాలని రెండు గ్రామాల రైతులు అధికారులను వేడుకుంటున్నారు. మత్స్యకారులు చెరువు పైనే ఆధారపడి చేప పిల్లల వేసిన ప్రభుత్వం అవి పెరిగి చేతికిఅందే సమయంలో నీరు లేక చేపలు చనిపోయే ప్రమాదం ఉందని ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే యశస్వి రెడ్డి దృష్టికి కూడా తీసుకువెళ్తామని అంటున్నారు. అధికారులు వెంటనే చెరువు కట్ట తో పాటు మత్తడి నుండి నీరు వృధా పోకుండాపోకుండా అధికారులపైనే ఉందని రైతులు,గ్రామస్తులు పేర్కొంటున్నారు.

# నేడు ఖమ్మంకు సిపిఐ ప్రచార జాతా

**● ఇందిరానగర్ పైలాన్ వద్ద సభ**



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారత కమ్యూనిస్టు శతాబ్ది ఉత్సవాల జయప్రదం కోరుతూ బాసరలో ప్రారంభమైన ప్రచార జాతా సోమవారం ఖమ్మంకు రానుంది. ఈనెల 15న నిర్మల్ జిల్లా బాసరలో ఈ యాత్ర ప్రారంభమైంది. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, నారాయణఖేడ్, వికారాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, జనగాం, సూర్యాపేట? జిల్లాల్లో పర్యటించిన జాతా కూసుమంచి మండలంలోని పాలేరు వద్ద ఖమ్మం జిల్లాలో ప్రవేశించనుంది. ఈ జాతాకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలీఉల్లాఖాద్రి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కోశాధికారి నరేంద్రకుమార్ నేతృత్వం వహిస్తున్నారు. కూసుమంచి, వరంగల్ క్రాస్ రోడ్డు మీదుగా ఖమ్మంలో జాతా పర్యటించనున్నది. సాయంత్రం నాలుగు గంటలకు ఇందిరా నగర్ సిపిఐ పైలాన్ వద్ద సభ నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ నేడొక ప్రకటనలో తెలిపారు. సరిహద్దుల వద్ద జాతాకు స్వాగతం పలికేందుకు కమ్యూనిస్టు పార్టీ శ్రేణులను సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు.

# కరీంనగర్ కాంగ్రెస్ నగర అధ్యక్షుడిగా అంజన్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

**● 44వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు**



**కరీంనగర్ టౌన్ నవంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా అంజన్ కుమార్ ఇటీవల నియమితులైన నేపథ్యంలో, 44వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ ఆయనను వ్యక్తిగతంగా కలిసి మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు నగర రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అధ్యక్ష పదవికి కొత్తగా నియమితులైన అంజన్ కుమార్‌ను అభినందిస్తూ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. “కరీంనగర్ నగరంలో కాంగ్రెస్ పార్టీని శక్తివంతం చేసే సామర్థ్యం అంజన్ కుమార్ కి ఉందని విశ్వసిస్తున్నాము. ఆయన నాయకత్వంలో పార్టీ మంచి ఉత్సాహాన్ని సంతరించుకుంటుంది” అని అన్నారు. దీనికి స్పందించిన అంజన్ కుమార్, పార్టీ కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. “పార్టీ బలోపేతమే ప్రధాన లక్ష్యం. కొత్త ఆలోచనలతో, సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతాం” అని తెలిపారు. నగర అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారమే తమ ప్రధాన ధ్యేయమని వెల్లడించారు. చంద్రశేఖర్ నగరంలోని మౌలిక వసతులు, శుభ్రత, రహదారి సదుపాయాలు, కాలనీల్లో ఎదురవుతున్న సమస్యలను అంజన్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక స్థాయిలో పార్టీ ప్రజల్లో మరింత చేరువ కావాలంటే సమిష్టిగా పనిచేయడం అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ భేటీ సాన్నిహిత్య వాతావరణంలో సాగింది. కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు కూడా ఈ సందర్భంగా పాల్గొన్నారు. అంజన్ కుమార్ నియామకంతో నగర కాంగ్రెస్‌లో కొత్త ఉత్సాహం కనిపిస్తుందని నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ డా. శభరీష్





**మహబూబాబాద్ జిల్లా నవంబర్ 23(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లాకు నూతనంగా వచ్చిన ఎస్పీ డాక్టర్ శభరీష్ ఈరోజు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. మహబూబాబాద్ జిల్లాకు నూతనంగా వచ్చిన ఎస్పీ డాక్టర్ శభరీష్ ఈరోజు ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ములుగు ఎస్పీ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయనను మహబూబాబాద్ జిల్లా ఎస్పీగా నియమిస్తూ రాష్ట్ర ప్ర భుత్వం ఉత్తర్వులు జారీ చేయగా, ఈ క్రమంలో ఎస్పీగా బాధ్యతలు స్వీకరించడానికి వచ్చిన ఆయనను ములుగు ఎస్పీ గా బదిలీపై వెళ్తున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించి జిల్లా పరిధి అధికారులతో మాట్లాడినారు. అనంతరం కురవి భద్రకాళి సమేత విరభద్రస్వామి వారి దర్శించుకున్నారు.

# బాపట్ల సూర్యలంక బీచ్‌కు ప్రత్యేక బస్

**- 30న ఖమ్మం నుండి బయలుదేరనున్న డీలక్స్ బస్సు**

**- పూర్తి ట్రిప్పు తీసుకువెళ్లి తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు**

**- ఇట్టి అవకాశాన్ని ఖమ్మం ప్రజలు వినియోగించుకోవాలి**

**- ఖమ్మం డిపో మేనేజర్ మేడ శివప్రసాద్**



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు సంస్థ ఖమ్మం డిపో నుండి ప్రత్యేక డీలక్స్ సర్వీసును బాపట్లలోని సూర్యలంక బీచ్ నకు ఏర్పాటుచేశామని ఖమ్మం డిపో మేనేజర్ మేడ శివప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. నవంబర్ 30న ఆదివారం ఖమ్మం బస్ స్టేషన్ నుండి ఉదయం ఆరు గంటలకు బస్సు బయలుదేరి సూర్యలంక బీచ్ కు చేరుకొనును, మళ్లీ సాయంత్రం 6 గంటలకు బీచ్ వద్ద నుండి తిరిగి బయలు దేరి ఖమ్మంలో దింపబడును. ఇట్టి ప్రయాణానికి పెద్దలకు రూ.1000లుగా, పిల్లలకు రూ. 530లు. పూర్తి ట్రిప్పు తీసుకెళ్లి తీసుకొచ్చే విధంగా ఏర్పాట్లు చేసినట్టు ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ తెలియజేశారు. ఇట్టి అవకాశాన్ని ఖమ్మంలో ఉన్న ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9136446666 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

# ఘనంగా సత్య సాయిబాబా జయంతి వేడుకలు



**కల్లూరు, నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు పట్టణంలో గల సబ్ కలెక్టర్ కార్యాలయములో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సమక్షంలో శ్రీ సత్య సాయిబాబా 100వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ శ్రీ సత్య సాయిబాబా జయంతి వేడుకలను పురస్కరించుకొని సత్య సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ధైర్యంగా ఉండండి: మంత్రి తుమ్మల నాగేశ్వరావు



**వేంసూరు, నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కష్ట కాలాలలో ధైర్యం కోల్పోకుండా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. వేంసూరు మండలం ఈనాడు దినపత్రికలో రిపోర్టర్ గా పనిచేస్తున్న మూర్తి సతీమణి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఇలాంటి సమయంలోనే ధైర్యంగా ఉండాలన్నారు. మూర్తి భార్య హైమావతి చిత్రపటానికి పూలమాలలు వేసి మంత్రి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, తుమ్మల అభిమానులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## వనజీవి సినిమాలో తల్లాడ యువకులకు అవకాశం




**తల్లాడ, నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పర్యావరణ హితం కోసం జీవితాన్ని అంకితం చేసిన పద్మశ్రీ వనజీవి రామయ్య సినిమాలో నటించే అవకాశం తల్లాడ మండల యువకులను వరించింది.వనజీవి రామయ్య బయోపిక్ కథాంశంతో ప్రకృతి పరిరక్షణ ఫిలిమ్స్ పతాకంపై ప్రముఖ సినీ హీరో బ్రహ్మాజీ, నటి నాగమణి.. హీరో, హీరోయిన్లుగా దర్శకుడు వేముగంటి, నిర్మాత లింగంపల్లి చంద్రశేఖర్, సంగీత దర్శకుడు బల్లేపల్లి మెహన్, కెమెరామెన్ రమణ, గార్ల రాంబాబు సారధ్యంలో వనజీవి రామయ్య సినిమాను నిర్మిస్తున్నారు. విస్తృత్తంగా మొక్కలు నాటి వాటి సంరక్షణ కోసం కృషి చేస్తూ వనజీవి రామయ్య ఆశయ సాధనలో మేము సైతమంటూ ముందుండే తల్లాడ మండలం అన్నారుగూడెంకు చెందిన దాసరి పద్మ స్మారక యువజన సమాఖ్య, మల్లవరంకు చెందిన దాసరి వీరభద్రరావు యూత్ క్లబ్ సభ్యులకు వనజీవి రామయ్య సినిమాలో నటించే అవకాశాన్ని దర్శకుడు వేముగంటి, నిర్మాత చంద్రశేఖర్ కల్పించారు. ఖమ్మం నగరంలోని నేచర్ వ్యాలీలో జరిగిన సినిమా షూటింగ్ లో భాగంగా పర్యావరణ పరిరక్షణ అవగాహన ర్యాలీ, వనజీవి రామయ్యకు కలెక్టర్ ద్విచక్ర వాహనాన్ని బహుకరించే సన్నివేశాలను వీరితో చిత్రీకరించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న వనజీవి రామయ్య సినిమాలో నటించే అవకాశం కల్పించిన దర్శక, నిర్మాతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## దారుక బంజర్‌లో నేడు ఎన్టీఆర్ విగ్రహా ఆవిష్కరణ

**కల్లూరు, నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలోని దారుక బంజర గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సినీ నటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించనున్నారు. సోమవారం ఉదయం 9 గంటలకు జరిగే ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి తుమ్మలతో పాటు సినీ నిర్మాత నందమూరి రామకృష్ణ, దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ తో పాటు వాసిరెడ్డి రామనాథం, కృష్ణా జిల్లా టిడిపి నాయకులు, పలువురు పాల్గొనున్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమై దయానంద్ పాల్గొనున్నారని తెలిపారు.

## ఎన్నికలకు సంబంధించి వార్డు సభ్యులకు రిజర్వేషన్ల ఖరారు



**హన్మకొండ,నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధుల సమక్షంలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని 12 మండలాల్లోని 210 సర్పంచులు, వార్డు సభ్యులకు రిజర్వేషన్ల ఖరారు చేయడం జరిగింది. అట్టి వివరాలు టి పోల్ లో నమోదు చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదించడం జరుగుతుంది.జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జడ్పీ సీఈవో రవి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, వివిధ మండ లాలకు చెందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో వైభవంగా శ్రీ దుర్గాభవాని ఆలయ అష్టమ వార్షికోత్సవ వేడుకలు

- 24, 25 తేదీలలో విశేష పూజలు, చండీ హెూమం
- మంగళవారం మధ్యాహ్నం అన్నసంతర్పణ, సాయంత్రం గ్రామోత్సవం
- భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ పిలుపు






**ఉరవకొండ నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఉరవకొండ పట్టణంలోని ఫైర్ స్టేషన్ సమీపంలో వెలసిన శ్రీ చక్ర సహిత శ్రీశ్రీశ్రీ దుర్గాభవాని అమ్మవారి ఆలయంలో అష్టమ (8వ) వార్షికోత్సవాలు మరియు చండీ హెూమ మహెూత్సవాలు సోమ,మంగళవారాల్లో అంగరంగ వైభవంగా జరగనున్నాయి.ఈ మేరకు ఆలయ కమిటీ మరియు భవాని భక్త మండలి సభ్యులు వివరాలను వెల్లడించారు.కార్యక్రమ వివరాలు:సోమవారం (24-11-2025):సాయంత్రం 5:00 గంటల నుండి గణపతి పూజ,పుణ్యాహవాచనము, నవగ్రహారాధన,కలశస్థాపనతో పాటు గణపతి, నవగ్రహ,రుద్ర మరియు లలితా హెూమాలు శాస్త్రోక్తంగా నిర్వహించబడతాయి.రాత్రి 8:30 గంటలకు అల్పాహార విందు ఉంటుంది. మంగళవారం (25-11-2025): తెల్లవారుజామున సూర్యోదయానికి పూర్వమే అమ్మవారికి సుప్రభాత సేవ,విశేష ద్రవ్యాలతో మరియు ఫల పంచామృతాలతో అభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 9:00 గంటలకు అమ్మవారికి విశేష అలంకారంతో పాటు 'శ్రీ మహా చండీయాగం' (చండీ హెూమం),పూర్ణాహుతి కార్యక్ర మాలు జరుగుతాయి.అన్నదానం మరియు గ్రామోత్సవం:మంగళవారం మధ్యాహ్నం 12:45 గంటలకు ఆలయ ఆవరణలో భారీ అన్నసంతర్పణ (నారాయణ సేవ) కార్యక్రమం ఏర్పాటు చేశారు.అనంతరం సాయంత్రం 4:45 గంటలకు శ్రీ దుర్గాభవాని అమ్మవారి ఉత్సవ విగ్రహ గ్రామోత్సవం ఉరవకొండ పురవీధులలో కన్నుల పండుగగా జరగనుంది.ఈ దైవిక కార్యక్రమాలను వేద పండితులు శ్రీ ఫణిస్వామి వారి బృందం నిర్వహించనున్నారు.ఈ హెూమాలలో పాల్గొన్న వారికి కుజదోష,కాలసర్ప,రాహుకేతు దోష నివృత్తి జరుగుతుందని అర్చకులు తెలిపారు.కావున భక్తాదులందరూ ఈ మహెూత్సవంలో పాల్గొని,తీర్థప్రసాదాలు స్వీకరించి,అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరింది.

## ఏళ్లుగా పనిచేయని ఫిల్టర్ బెడ్లు - పట్టించుకోని అధికారులు

- కలర్ మారిన నీరు పంపిణీ చేస్తున్న అధికారులు
- గ్రామాలు..రోగాలకు నిలయాలు
- ఈ నీటిలో శుద్ధత ఎంత?





**ఉరవకొండ నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** విడపనకల్లు మండల కేంద్రంలో ఉన్నటువంటి సత్యసాయి మంచినీటి పంపిణీ స్కీం నందు గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేయని ఫిల్టర్ బెడ్లు.అందు లోకి బోర్ వాటర్ కలుపుతూ 9 నుంచి 11 గ్రామాలకు సరఫరా చేస్తున్న అధికారులు.కలర్ మారిన నీరు తాగి రోగాల బారిన పడుతున్న ప్రజలు.కనీసం బ్లీచింగ్ పౌడర్ సైతం కలపడం లేదు అంటున్న ప్రజలు. గత నెల రోజుల క్రితం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి.7 కోట్ల తో బలంగుడం నుంచి హావలిగి వరకు నూతన మంచినీటి పంపిణీ స్కీం ని ప్రారంభించారు. అయినప్పటికీ అధికారులు అలసత్వం వల్ల నీరు పంపిణీ కావడం లేదు.విడపనకల్లు చెరువుకు పైప్ లైన్ ఏసి అలాగే వదిలేశారు.ప్రధానంగా ఆరు గ్రామాలకు సరఫరా చేయాల్సి ఉండగా మూడు గ్రామాలకే సరఫరా చేసి చేతులుదులుపు కుంటున్న అధికారులు.విడపనకల్లు చెరువు నుంచి గ్రామాలకు నీరు సరఫరా చేసే పైప్ లైన్లు. ప్రతి పది రోజులకు ఒకసారి ఏదో ఒక దగ్గర లీకేజీ కావడం సర్వ సాధారనమ అయింది.గ్రామాల్లో నీరు పంపిణీ చేసే వారి జాబితా జోపంగా ఉంచారు అధికారులు.కనీసం ఏ గ్రామంలో ఎవరు పని చేస్తున్నారు సైతం చెప్పడం లేదు.విడపనకల్లు మండల కేంద్రంలో వాటర్ మాన్ ఎవరు ? ఇద్దరు ముగ్గరు వ్యక్తులను ఎవరు కేటాయించారు? కానీ వారు ఎవరు పరిధిలోకి వస్తారు అన్న విషయం ఏ ఒక్క అధికారి చెప్పడం లేదు.ఆర్డబ్ల్యూఎస్ అధికారుల మీద పంచాయితీ అధికారులు ఒకరి మీద ఒకరు చెప్పుకోవడం తప్ప స్పష్టంగా ఎవరూ చెప్పడం లేదు.పంచాయతీ కార్యదర్శి మహేష్ వివరణ కోరగా గ్రామపంచాయతీ తరపు నుంచి ఎవరు లేరు.గత కొన్ని సంవత్సరాల నుంచి ఇక్కడ ఏ మనిషి పనిచేయడం లేదు.ఎవరికి జీతాలు కేటాయించడం లేదు.

## సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ తాతా మధు

**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా నేషనల్ హైవేస్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఉయ్యూరు యుగంధర్ తండ్రి ఉయ్యూరు సత్యనారాయణ దశదిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలతో నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎమ్మెల్సీ అండ్ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంతరావు ఇతర పెద్దలు పాల్గొన్నారు.



## ఈ నెల 24 నుంచి రైతన్నా...మీకోసం వ్యవసాయంలో పంచ సూత్రాలపై ఏడు రోజులపాటు కార్యక్రమాలు: జిల్లా కలెక్టర్



**కడప టౌన్ నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా ఈ నెల 24 నుంచి రైతన్నా... మీకోసం కార్యక్రమంను అమలు చేస్తోందని జిల్లాలో ఈ కార్యక్రమాన్ని సమర్థ వంతంగా నిర్వహించేందుకు తగు కార్యాచరణ ప్రణాళిక తో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత శాఖ అధికారులనుటెలికాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....వ్యవసాయ రంగంలో పెను మార్పుల ద్వారా సాగును లాభసాటి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలుకార్యక్రమాలను చేపడుతోందని,ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై ఈ నెల 24 నుంచి 29వ తేదీ వరకు ప్రతీ రైతుఇంటికి ప్రజా ప్రతి నిధులు,అధికారులు వెళ్లనున్నారనితెలిపారు . డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్ షాపులు చేపట్ట నున్నారని, ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలు,మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొనాలన్నారు.అన్నదాతల సంక్షేమం కోసం, సాగు విధానంలో తీసుకు రావాల్సిన మార్పులపై ముఖ్యమంత్రి ప్రకటించిన పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించనుంది.అన్నదాతలకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను,నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు,అగ్రిటెక్,ఫుడ్ ప్రాసెసింగ్,ప్రభుత్వాల మద్ధతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టారని,ఈ పంచ సూత్రాలను ప్రతి రైతుకే కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలని, రైతులతో పాటు పాడి రైతులు,పౌల్ట్రీ, గొర్రెల పెంపకం దారులు, ఆక్వా, ఉద్యాన, సెరీ కల్చర్ రైతలకూ అవగాహన కల్పించాలనన్నారు.ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ముందుండి చేపట్టాలని, దీంతో పాటు వర్క్‌షాప్‌లు కూడానిర్వహించాలనన్నారు.ప్రతి రైతు సేవా కేంద్రాల్లో కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు.రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసు కుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని,శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటు అవుతుందని, ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహించాలనన్నారు. దీని వల్ల భూసార రక్షణతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని, రైతు బజార్లలోనూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రమోట్ చేయాలన్నారు.జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగానిర్వహించేందుకు వ్యవసాయ అనుబంధ శాఖల అధి కారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## శ్రీ సత్యసాయిబాబా గారి 'మానవ సేవయే మాధవ సేవ' నినాదం స్ఫూర్తిగా తీసుకుని విధులు నిర్వర్తించాలి

- ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య
- జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు



**కడప నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఏ.ఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య శ్రీ సత్య సాయి బాబా గారి యొక్క శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం శ్రీ సత్య సాయి బాబా గారి యొక్క చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ (ఏ.ఆర్) బి.రమణయ్య మాట్లాడుతూ సత్యసాయిబాబా సేవా సంస్థ ను ఏర్పాటుచేసి ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. ప్రపంచ స్థాయి విద్యను ఒక రూపాయి ఖర్చు లేకుండా అందించడం జరుగుతుందన్నారు. ఉన్నత స్థాయి వైద్య పరికరాలతో ప్రజలకు వైద్యాన్ని అందిస్తున్నారన్నారు. సత్య సాయి బాబా సంస్థ ఎలాంటి లాభా పేక్ష లేకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా అందించే వాలంటీర్ వ్యవస్థను అందించడం జరిగిందన్నారు. ఆయన అందించిన వాలంటీర్ వ్యవస్థ రాష్ట్రంలో జరిగే పుష్కరాలు వంటి కార్యక్రమాలలో ప్రజలకు అనేక రకాలుగా సేవలందించడం జరుగుతోందన్నారు. ఆయన అందించిన 'అందరినీ ప్రేమించాలి..అందరికీ సేవ చేయాలి' (లవ్ ఆల్ సర్వ్ ఆల్) నినాదాన్ని ఆధ్యాత్మిక భావాలను అనుసరించాలని కోరారు.ఆయన ఎల్లప్పుడూ సమాజ సంక్షేమం కోసం పని చేశారని అన్నారు. 'మానవ సేవయే మాధవ సేవ' అనే నమ్మకాన్ని శ్రీ సత్యసాయి బాబా ప్రధానంగా తెలియజేస్తూ ఈ ఆదర్శాన్ని అనుసరించమని ప్రజలకు సూచించారని, సిబ్బంది దీనిని స్ఫూర్తిగా తీసుకుని విధులు నిర్వర్తించాలని సూచించారు.ఆయన ఆధ్యాత్మికతను ప్రజా సంక్షేమం వైపు మళ్లించారని వ్యాఖ్యానించారు. ఆయన ఆధ్యాత్మికతను నిస్వార్థ సేవ తో మేళవించారని, కోట్లాది మందిని సేవా మార్గాన్ని అనుసరించేలా ఆయన ప్రేరేపించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఐ లు వెంకటేశ్వర్లు, రామస్వామిరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై అత్యాధునిక డ్రోన్ కెమెరాల నిఘా

- జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పడుతున్న పోలీసులు



**కడప టౌన్ నవంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీస్ అధికారులు స్పెషల్ పార్టీ సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ మరియు డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో వన్ టౌన్ సి.ఐ చిన్నపెద్దయ్య ఆధ్వర్యంలో కడప నగరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, కడప సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ సిబ్బంది దాడులు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాల తో పాటు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి జల్లెడ పడుతూ దాడులు చేయిస్తూ నిందితులను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. అనుమానిత ప్రాంతాల నుండి పారిపోయిన నిందితులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి వారిని పట్టుకుని కౌన్సిలింగ్ మరియు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఆదివారం నగరంలోని బుగ్గవంక పరివాహక ప్రాంతంలోని గుర్రాల గడ్డ, పాత బస్సు స్టాండ్, నాగరాజుపేట, రాజా థియేటర్ పరిసరాలలో, పాత భవనాలు, ఇళ్ళు ఉన్న ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలతో నిరంతరం కడప నగరంలోని అనుమానిత ప్రాంతాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పట్టడం జరుగుతుందని కడప డి.ఎస్.పి తెలిపారు.


# శతకంతో చెలరేగిన ముతుస్వామి
# రసపట్టులో రెండో టెస్టు




గువాహటి టెస్టులో దక్షిణాఫ్రికాను స్వల్ప స్కోర్‌కే కట్టడి చేయాలనుకున్న భారత జట్టు భంగపడింది. సిరీస్ సమం చేయాలనుకున్న టీమిండియాకు షాకిస్తూ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేసింది సఫారీ టీమ్. ఓపెనర్లు శుభారంభమివ్వగా.. మిడిలార్డర్ కూడా పట్టుదలగా ఆడడంతో పర్యాటక జట్టు 489 పరుగులతో పటిష్ట స్థితిలో నిలిచింది. సెనురన్ ముతుస్వామి(109) తొలి సెంచరీతో విరుచుకుపడగా.. ఆఖర్లో మార్కో యాన్సెస్ (93) మెరుపు అర్ధ శతకంతో జట్టుకు కొండంత స్కోర్ అందించాడు. కుల్దీప్ యాదవ్(4-115) అతడిని బౌల్డ్ చేశాక.. భారత ఓపెనర్లు యశస్వీ జైస్వాల్(7 నాటౌట్), కేఎల్ రాహుల్(2 నాటౌట్)లు అజేయంగా రెండో రోజును ముగించారు.సిరీస్‌లో వెనకబడిన భారత జట్టు రెండో టెస్టులో దక్షిణాఫ్రికాకు కళ్లెం వేయాలనుకుంది. కానీ, గువాహటిలో సీన్ రివర్సైంది. తొలి రోజు ఓపికగా ఆడిన సఫారీ బ్యాటర్లు.. రెండో రోజు అంతకుమించిన పట్టుదలను ప్రదర్శించి జట్టుకు భారీ స్కోర్ అందించారు. టాపార్డర్ నుంచి లోయర్ ఆర్డర్ వరకూ సమిష్టిగా రాణించగా దక్షిణాఫ్రికా 489 పరుగులతో టీమిండియాకు సవాల్ విసిరింది.మొదటి రోజు తొలి సెషన్‌లో టీమిండియా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న సఫారీ ఓపెనర్లు రియాన్ రికెల్టన్(35), ఎడెన్ మర్క్‌రమ్(38)లు శుభారంభమిచ్చారు. టీ విరామానికి ముందు.. మర్క్‌రమ్‌ను బౌల్డ్ చేసిన బుమ్రా82 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరదించాడు. ఆ కాసేపటికే చైనామన్ బౌలర్ కుల్దీప్ ఓవర్లో డేంజరస్ రికెల్టన్ వికెట్ కీపర్ పంత్‌కు దొరికాడు.ఓపెనర్లు వెంట వెంటనే ఔటైనా సఫారీ బ్యాటర్లు తడబడలేదు. కోల్‌కతా హీరో కెప్టెన్ తెంబ బవుమా(41), ట్రిస్టన్ స్టబ్స్(49)తో కలిసి ఆపద్భాంధవుడి పాత్ర పోషించాడు. జడేజా, కుల్దీప్.. పేసర్లను సమర్థంగా ఆడిన వీరిద్దరూ స్కోర్ 160 దాటించారు. ప్రమాదకరంగా మారిన ఈ ద్వయాన్ని జడేజా(1-30) విడదీసి ఊరటనిచ్చాడు. అర్ధ శతకానికి చేరువైన స్టబ్స్ (3-48) కుల్దీప్ ఓవర్లో స్లిప్‌లో కేఎల్ రాహుల్ చక్కని క్యాచ్ అందుకోగా వెనుదిరిగాడు. కీలక వికెట్లు పడినా సఫారీ టెయిలెండర్లు టోనీ జోర్జి(28), సెరులిన్ ముత్తుస్వామి (109) క్రీజులో పాతుకుపోయారు. అయితే.. మరికాసేపట్లో ఆట ముగుస్తుందనగా సిరాజ్ ఓవర్లో జోర్జి వెనుదిరిగాడు. దాంతో. తొలి రోజు ఆట ముగిసే సరికి 6 వికెట్ల నష్టానికి 247 పరుగులు చేసింది దక్షిణాఫ్రికా.ముతుస్వామి సెంచరీ.తొలి రోజు మాదిరిగానే రెండో రోజు దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ సాఫీగా సాగింది. తొలి సెషన్లో వెర్రినే(45), ముతుస్వామి వికెట్ ఇవ్వలేదు. టీ తర్వాత జడేజా బౌలింగ్‌లో వెర్రినే వెనుదిరిగాడు. అనంతరం మార్కో జాన్సెన్(93) జతగా ముతుస్వామి జట్టు స్కోర్ 430 దాటించాడు. ఈ క్రమంలోనే అతడు కెరీర్లో తొలి శతకం సాధించాడు. వంద కొట్టిన అతడిని సిరాజ్ ఔట్ చేశాక.. సిక్సర్లతో విరుచుకుపడిన జాన్సెన్ సైతం సెంచరీకి చేరువయ్యాడు. కానీ.. కుల్దీప్ ఓవర్లో అతడు 93 పరుగలు వద్ద బంతిని వికెట్ల మీదకు ఆడుకున్నాడు. అతడి వికెట్‌తో 489 పరుగుల వద్ద దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ ముగిసింది. అనంతరం ఇన్నింగ్స్ భారత్ వికెట్ కోల్పోకుండా 9 పరుగులు చేసింది. ఇంకా తొలి ఇన్నింగ్స్‌లో 480 పరుగులు వెనకబడి ఉంది.

# పంప్డ్‌స్టోరేజీ ప్రైవేట్‌కు కంపెనీలకే
# అప్పనంగా ఐదు కొత్త ప్లాంట్లు

హైదరాబాద్: రాష్ట్రంలో కొత్తగా 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి టీజీ జెన్‌కో ప్రణాళికలు సిద్ధంచేస్తున్నది. అయితే వీటిలో ఐదువేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్లను ప్రైవేట్ కంపెనీల చేతిలో పెట్టాలని యోచిస్తున్నట్టు తెలుస్తున్నది. వీటిని డిజైన్ బిల్డ్ ఫైనాన్స్ ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్(డీబీఎఫ్‌వోటీ) పద్ధతిలో జెన్‌కో నిర్మించనుంది. అంటే దాదాపు పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలాగే వీటిని నిర్మించనుంది. ఇదిలా ఉండగా మరో ఐదువేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్లాంట్లను జెన్‌కో సొంతంగా నిర్మించాలనుకుంటున్నది. ఇందుకు సంబంధించి ఈ ప్రణాళికలు ప్రభుత్వానికి చేరవేసింది. ఈ నెలలోనే నిర్వహించనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముందుకు ఈ ప్రతిపాదనలను రానున్నాయి. అయితే ప్రస్తుతం పీపీపీ పద్ధతిలో నిర్మిస్తున్న వాటికే సర్కారు పచ్చజెండా ఊపనున్నట్లు సమాచారం. రాష్ట్రంలో పంప్డ్‌స్టోరేజీ పవర్ ప్లాంట్ల నిర్మాణం, నిర్వహణపై ఇప్పటికే టీజీ జెన్‌కో ఓ కన్సల్‌టెన్సీ చేత సర్వే కూడా నిర్వహించింది. ఈ సర్వేలో రాష్ట్రంలో 25కు పైగా స్థలాల్లో పంప్డ్‌స్టోరేజీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువుగా ఉన్నట్లుగా తేల్చింది. వీటిలో అత్యధికం గోదావరి బేసిన్‌లోనే ఉన్నాయి. ఈ సర్వే సూచనలకు తగ్గట్టుగా 10 వేల మెగావాట్ల ప్లాంట్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంచేసింది.ఐదు ప్లాంట్లకు 21వేల కోట్లుకొత్తగా ఏర్పాటు చేసే ఈ ఐదు పంప్డ్ స్టోరేజీ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి రూ.21 వేల కోట్ల నిధులు అవసరమవుతాయని ప్రాథమిక అంచనా. వీటిలో కల్లూరు ప్లాంట్‌కు రూ. 7 వేల కోట్లు, దురదపాడు ప్లాంట్‌కు రూ.5,500 కోట్లు, లోయపల్లి ప్లాంట్, సింగభూపాలం ప్లాంట్లకు ఒక్కోదానికి రూ. 4 వేల కోట్లు, అంజనగిరి ప్లాంట్‌కు రూ. 600 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు అంచనావేశాయి. అయితే ఇంత భారీ మొత్తాన్ని ప్రభుత్వం, జెన్‌కోలు సంయుక్తంగా భరించడం కష్టంగానే కనిపిస్తున్నది. ఈ నేపథ్యంలోనే ప్రైవేట్ రంగంలో ఈ ప్లాంట్లను నిర్మించాలని జెన్‌కో అధికారులు ఓ నిర్ణయానికి వచ్చారు. స్థలం, నీటి వసతిని ప్రభుత్వం కల్పించనుండగా..ప్రైవేట్ సంస్థలు ప్లాంట్లను నెలకొల్పి నిర్వహించనున్నారు. అయితే వీటిని ప్రైవేట్ రంగంలోనే నిర్మించినా 15 ఏండ్ల తర్వాత ఈ ప్లాంట్లను తిరిగి జెన్‌కోకే అప్పగించాల్సి ఉంటుందని, అలా మార్గదర్శకాలను సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.పంప్డ్ స్టోరేజీ అంటే. ఇది జల విద్యుత్తు ఉత్పత్తిచేసే ప్లాంట్‌గానే చెప్పుకోవచ్చు. ఇవి ఎగువన, దిగువన రెండు రిజర్వాయర్లు కలిగి ఉంటుంది. మొదట దిగువన గల రిజర్వాయర్‌లో నీటిని నిల్వచేస్తారు. విద్యుత్తు ఎక్స్ఛేంజీలో యూనిట్ విద్యుత్తు చౌకగా (రూపాయికి) దొరికినప్పుడు ఆయా విద్యుత్తును కొనుగోలు చేసి, వినియోగించి పంపుల ద్వారా దిగువ రిజర్వాయర్‌లోని నీటిని ఎగువకు పంప్‌చేస్తారు. పైభాగంలోని రిజర్వాయర్‌లో నీటిని నిల్వచేస్తారు. విద్యుత్తుకు ఎక్కువ డిమాండ్ ఉన్నప్పుడు (యూనిట్‌కు రూ. 8 -9) పలికినప్పుడు ఎగువ నీటిని దిగువకు విడుదల చేస్తారు. ఈ నీరు టర్బైన్ల గుండా ప్రవహించి సాధారణ జల విద్యుత్తు కేంద్రం వలే విద్యుత్తును ఉత్పత్తిచేస్తుంది. ఇలా విద్యుత్తును ఉత్పత్తిచేయడమే పంప్డ్ స్టోరేజీ. మార్కెట్లో సోలార్ విద్యుత్తు రూపాయి లోపే దొరుకుతున్నదని, ఈ విద్యుత్తును ఉపయోగించి అత్యంత చౌకగా విద్యుత్తును ఉత్పత్తిచేయవచ్చని టీజీ జెన్‌కో సీఎండీ హరీష్ అభిప్రాయపడ్డారు. ఈ ప్లాంట్ల ఏర్పాటులో మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్ణాటకలు ముందంజలో ఉన్నాయన్నారు. తెలంగాణలో 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ విద్యుత్తుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.




# శుభ్‌మన్, అయ్యర్ డౌట్
# మళ్లీ వన్డే కెప్టెన్‌గా రోహిత్




కోల్‌కతా టెస్టులో గాయపడిన శుభ్‌మన్ గిల్ రెండో మ్యాచ్‌కూ దురమయ్యాడు. తదుపరి పరీక్షల కోసం ముంబై చేరుకున్న గిల్ దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ లోపు కోలుకుంటాడా? లేదా? అనేది తెలియడం లేదు. మరోవైపు వన్డే స్క్వాడ్‌ను ప్రకటించాల్సి ఉంది. ఒకవేళ గిల్ ఆలోపు ఫిట్‌గా లేకుంటే సారథిగా వ్యవహరించేది ఎవరు? అనే చర్చ జరుగుతోంది. ఆస్ట్రేలియా పర్యటనతో గిల్‌కు పగ్గాలు అప్పగించిన సెలెక్టర్లు ఈసారి ఎవరికి ఓటేస్తారు? అనేది ఉత్కంఠ రేపుతోంది. ఈ నేపథ్యంలో సిడ్నీలో అజేయ శతకంతో జట్టును గెలిపించిన రోహిత్ శర్మ ను తిరిగి నాయకుడిగా నియమిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. స్వదేశంలో దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు ముందే భారత జట్టుకు కెప్టెన్సీ సమస్య తలెత్తింది. డిసెంబర్ 3 నుంచి మొదలయ్యే మూడు మ్యాచ్ సిరీస్‌కు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అందుబాటులో ఉండకపోవచ్చు. ఇటీవలే సారథ్యం స్వీకరించిన గిల్ అనుకోకుండా మెడ నొప్పితో ఆస్పత్రి పాల య్యాడు. వన్డే సిరీస్ లోపు అతడు కోలుకుని ఫిట్‌నెస్ సాధించే అవకా శాలు తక్కువే. ఈ పరిస్థితుల్లో మరొకరి ని కెప్టెన్ చేయక తప్పదు. ఈమ ధ్య సీనియర్లను పక్కన పెట్టేస్తున్న చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కోచ్ గౌతం గంభీర్ ఎవరికి కెప్టెన్సీ ఇస్తారు? అనేది తెలియడం లేదు. ఈ నేపథ్యంలో అనుభవజ్ఞుడైన రోహిత్ శర్మకు మళ్లీ బాధ్యతలు అప్పగిస్తారా? కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌లలో ఒకరిని ఎంచుకుంటా రా? అనే ప్రశ్న లు ఉత్పన్నమవుతున్నాయి.గిల్ గాయపడడంతో వన్డే కెప్టెన్సీపై ఆశలు పెట్టుకున్న శ్రేయాస్ అయ్యర్‌కు కచ్చితంగా అవకాశం దక్కేది. కానీ, ఆస్ట్రేలియాతో మూడో వన్డేలో ఫీల్డింగ్ చేస్తూ గాయపడిన అయ్యర్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు. ఇప్పుడు పరిశీలనలో రోహిత్, రాహుల్, పంత్ పేర్లు మాత్రమే ఉన్నాయి.జట్టుకోసం ఏ త్యాగానికైనా సిద్ధపడే రాహుల్‌ను విస్మరించకూడదని కొందరి వాదన. ఓపెనర్ నుంచి ఏడో స్థానంలో.. ఎక్కడంటే అక్కడ ఆడుతూ జట్టు మనిషిగా పేరు తెచ్చుకున్న అతడికి కెప్టెన్సీ ఇచ్చే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటివరకూ రాహుల్ 15 వన్డేల్లో నాయకత్వం వహించి.. 9 విజయాలు అందించాడు. సారథిగా బ్యాటుతోనూ రాణించి 302 రన్స్ చేశాడు. ఐపీఎల్‌లో కెప్టెన్‌గా అదరగొట్టిన పంత్.. చివరి వన్డే ఆడి దాదాపు ఏడాది అవుతోంది. టీ20ల్లో ఐదుసార్లు కెప్టెన్‌గా ఉన్న పంత్.. వన్డే జట్టును ఇంతవరకూ నడిపించలేదు. కాబట్టి రోహిత్‌కు బాధ్యతలు ఇవ్వడం మంచిదంటున్నారు క్రికెట్ విశ్లేషకులు. 56 మ్యాచుల్లో 42 విజయాలుఇప్పటివరకూ 56 మ్యాచుల్లో భారత జట్టుకు నేతృత్వం వహించిన అతడు.. 42 విజయాలు సాధించి పెట్టాడు. పైగా.. వచ్చే వరల్డ్ కప్ ఆడాలనుకుంటున్నాడు హిట్‌మ్యాన్. అందుకే.. అతడికే సారథ్యం ఇవ్వాలని పలువురు మాజీలు అభిప్రాయపడుతున్నారు. అనభవం.. ఫామ్ ఇలా ఏరకంగా చూసినా రాహుల్ లేదంటే రోహిత్.. ఇద్దరిలో ఒకరికి బాధ్యతలు ఇవ్వడమే శ్రేయస్కరం. అయితే.. ఆదివారం సమావేశం కానున్న సెలెక్టర్లు వన్డే స్క్వాడ్ ప్రకటించే సమయంలోనే కెప్టెన్ పేరును వెల్లడించే అవకాశముంది.

# అదో బుర్ర లేని జట్టు యాషెస్ ఓటమిని జీర్ణించుకోలేక
# ఇంగ్లాండ్‌ను దారుణంగా తిట్టిన మాజీ కెప్టెన్




ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌ల మధ్య జరుగుతున్న ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో తొలి టెస్ట్ మ్యాచ్‌ను ఇంగ్లాండ్ ఓడిపోవడంతో ఆ జట్టుపై మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన జట్టు ప్రదర్శనపై ఏమాత్రం దాపరికాలు లేకుండా విమర్శలు గుప్పించిన వాన్, ఈ ఓటమి ప్రభావం చాలా కాలం పాటు ఉంటుందని హెచ్చరించారు. పెర్త్ లో ఇంగ్లాండ్‌కు ఎదురైన ఈ అవమానకరమైన ఓటమి జట్టును తీవ్రంగా నష్టపరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.కాయో స్పోర్ట్స్‌తో మాట్లాడిన మైఖేల్ వాన్.. తమ జట్టు ఆట తీరుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. “ఈ ఓటమి ఇంగ్లాండ్‌ను భారీగా దెబ్బతీస్తుంది. ఇది వారిని డ్యామేజ్ చేస్తుంది. అసలు ఏం జరిగిందో కెప్టెన్ బెన్ స్టోక్స్‌కు కూడా అర్థం కావడం లేదు. కేవలం నాలుగున్నర గంటల క్రికెట్ గురించి మాట్లాడుతున్నాం. ఆ సమయంలో వారు డామినేటింగ్ పొజిషన్‌లో లేకపోయినా, కనీసం గేమ్‌పై కంట్రోల్ ఉంచుకోవచ్చు కదా. ఆస్ట్రేలియాను ఓడించడానికి వారికి నిజంగా అవకాశం ఉంది. కానీ వారు ఇన్నింగ్స్ చివర్లో కేవలం 12 పరుగులకే 5 వికెట్లు కోల్పోయారు” అని వాన్ విశ్లేషించారు.“వారికి నిజంగా పోటీ పడటానికి కావలసిన టూల్స్ ఉన్నాయి, కానీ మీరు మెదడు లేకుండా పోటీ పడలేరు. వారు ఆడిన విధంగా ఒకే స్టైల్‌లో ఆడటం సరికాదు అందుకే వారు త్వరగా ఓడిపోయారు” అని వాన్ తీవ్రంగా విమర్శించారు. వాన్ విమర్శలపై స్పందించిన ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, తమ దూకుడు విధానం అంటే బజ్‌బాల్?ను సమర్థించుకున్నాడు. కఠిన పరిస్థితుల్లో బౌలర్లను ఎదుర్కొని, వారిని వారి లెంగ్త్ నుంచి తప్పించే ధైర్యం చేసిన ఆటగాళ్లకే ఈ మ్యాచ్‌లో విజయం దక్కిందని స్టోక్స్ అభిప్రాయపడ్డాడు.అయితే, బజ్‌బాల్ క్రికెట్‌తో ప్రత్యర్థి జట్లను పేరుగాంచిన ఇంగ్లాండ్‌ను, ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ అదే తరహా దూకుడు సెంచరీతో ఓడించాడు. ట్రావిస్ హెడ్ విజృంభించినప్పుడు అతన్ని ఆపడానికి కెప్టెన్ స్టోక్స్ లేదా టీమ్ మేనేజ్‌మెంట్ వద్ద ఎలాంటి ఆల్టర్నేటివ్ ప్లాన్ లేకపోవడం ఇంగ్లాండ్‌కు పెద్ద లోటుగా మారింది. ఇంగ్లాండ్ ప్లాన్ చేసేలోపే హెడ్ మ్యాచ్‌ను ముగించేశాడు.

# ఎలాంటి వడ్డీ లేకుండా లోన్ కావాలా
# ఈ 4 మార్గాల ద్వారా తీసుకోవచ్చు



ఏదైనా లోన్ తీసుకోవాలంటే వడ్డీ రేట్లను ముందుగా గమనిస్తాం. లోన్‌ను బట్టి వడ్డీ రేట్లు మారుతూ ఉంటాయి. పర్సనల్ లోన్‌కు వడ్డీ రేట్లు ఎక్కు వగా ఉంటే.. హెూం లోన్, ఎడ్యుకేషన్ లోన్, ఇతర లోన్లకు తక్కువ వడ్డీ ఉంటుంది. అయితే వడ్డీ లేని రుణాలు కొన్ని ఉన్నాయి. ఈ లోన్లు తీసు కోవడం వల్ల మీకు ఎలాంటి వడ్డీ పడదు. మీరు తీసుకున్న డబ్బులు తిరిగి చెల్లిస్తే సరిపోతుంది. వడ్డీ లేని రుణాలు ఎలా తీసుకోవాలి..? ఎక్కడ తీసు కోవాలి..? అనే వివరాలు ఇప్పుడు చూద్దాం.క్రెడిట్ కార్డులు ఇప్పట్లో ప్రతీ ఒక్కరూ ఏదోక బ్యాంక్ క్రెడిట్ కార్డ్ అనేది వాడుతున్నారు. ఈ కార్డులపై 50 రోజుల పాటు వడ్డీ లేకుండా డబ్బులు వాడుకోవచ్చు. మీరు విత్ డ్రా చేసినా లేదా షాపింగ్, ఇతర అవసరాల కోసం విత్ డ్రా చేసినా వెంటనే చెల్లించాల్సిన అవసరం ఉండదు. గరిష్టంగా 50 రోజుల పాటు గ్రేస్ పీరియడ్ ఉంటుంది. ఈ గ్రేస్ పీరియడ్ లోపు మీరు చెల్లిస్తే ఎలాంటి వడ్డీ ఉండదు. ఆ తర్వాత చెల్లిస్తే మాత్రం భారీగా ఛార్జీలు బ్యాంకులు వసూలు చేస్తున్నాయి.నో కాస్ట్ ఈఎంఐ సదుపాయం క్రెడిట్ కార్డులపై మీరు ఆన్‌లైన్‌లో ఏవైనా వస్తువులు కొనుగోలు చేస్తే నో కాస్ట్ ఈఎంఐ ఆప్షన్ ఉంటుంది. ఈ ఆప్షన్‌పై మీరు కొనుగోలు చేస్తే అదనంగా ఎలాంటి వడ్డీ చెల్లించాల్సిన అవసరం ఉండదు. నెల నెలా ఈఎంఐ రూపంలో మీరు ఖర్చు చేసిన అమౌంట్ చెల్లిస్తే సరిపోతుంది. కొన్ని ఫ్లాట్‌ఫామ్‌లు నో కాస్ట్ ఈఎంఐలపై స్వల్పంగా ప్రాసెసింగ్ ఫీజు వసూలు చేస్తున్నాయి. ఎక్కువగా పండుగలు, ప్రత్యేక ఆఫర్ల సమయంలో ఈ కామర్స్ వెబ్ సైట్లు నో కాస్ట్ ఈఎంఐ సదుపాయాన్ని కల్పిస్తాయి. 6 నుంచి 24 నెలలకు వీటి వ్యవధి ఉంటుంది. ఆలోగా నెల నెల ఈఎంఐ రూపంలో చెల్లించాలి.రైతులకు వడ్డీ లేని రుణాలు కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం కొన్ని పథకాలు ప్రవేశపెట్టింది. ఈ పథకాల ద్వారా బ్యాంకులు రైతులకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాయి. కేవలం రైతులకు మాత్రం ఈ రుణాలను బ్యాంకులు అందిస్తాయి. రైతులు వ్యవసాయ పనులు, విత్తనాలు, ఎరువుల కోసం వీటిని పెట్టుబడిగా వాడుకోవచ్చు. అలాగే కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రైతులకు ప్రత్యేకంగా వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాయి.కార్పొరేట్ కంపెనీలు కొన్ని కార్పొరేట్ కంపెనీలు తమ సంస్థలో పనిచేసే ఉద్యోగులకు వడ్డీ లేకుండా లోన్లు మంజూరు చేస్తాయి. ఉద్యోగులకు అత్యవసరమైనప్పుడు వీటిని తీసుకోవచ్చు. ఉద్యోగి తీసుకున్న సొమ్మును ఈఎంఐ రూపంలో నెలనెల ఉద్యోగి జీతం నుంచి సంస్థలు కట్ చేసుకుంటాయి.

# స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టాలనుకుంటున్నారా




మీరు స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టాలని చూస్తున్నట్లయితే నిష్పత్తిని చూడటం ఒక సులభమైన మార్గం. అయితే పెట్టుబడి పెట్టడానికి ఇది మాత్రమే ప్యారామీటర్ కాదు.నిష్పత్తి ఒక కంపెనీ స్టాక్ దాని ఆదాయాలకు సంబంధించి ఖరీదైనదా లేదా చౌకగా ఉందా అని సూచిస్తుంది. ప్రస్తుతం కొన్ని చాలా మంచి పెద్ద కంపెనీలు వాటి 5 సంవత్సరాల సగటు కంటే తక్కువ ధరలకు అందుబాటులో ఉన్నాయి. వాటిని మీ వాచ్‌లిస్ట్‌లో చేర్చుకోవడానికి ఇది ఒక అవకాశం.టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ మార్కెట్ విలువ రూ.11.39 లక్షల కోట్లకు పైగా ఉంది. దీని షేరు ధర దాదాపు రూ.3150.60. దాని ఐదేళ్ల సగటు31తో పోలిస్తే ప్రస్తుతం దాని 22.2 మాత్రమే. దీని అర్థం స్టాక్ మునుపటి కంటే గణనీయంగా చౌకగా మారింది. కంపెనీ 64.6 శాతం 46.4 శాతం. టాటా గ్రూప్‌లో అతిపెద్ద కంపెనీ, ప్రపంచంలోని అతిపెద్ద కంపెనీలకు సేవలను అందిస్తోంది. గత ఐదు సంవత్సరాలలో స్టాక్ కేవలం 17 శాతం మాత్రమే పెరిగింది.మార్కెట్ విలువ సుమారు రూ.5.7 లక్షల కోట్లు. దాని షేర్ ధర దాదాపు రూ.902. గత ఐదు సంవత్సరాలలో దాని సగటు 13.8 తో పోలిస్తే, ప్రస్తుత 11.3. అంటే ఇది బేరం ధరకు కూడా అందుబాటులో ఉంది. భారతదేశంలో అతిపెద్ద బీమా సంస్థ, ఇది కొత్త వ్యాపారంలో 60 శాతం కంటే ఎక్కువ వాటా కలిగి ఉంది. ఇది అన్ని రకాల బీమా ఉత్పత్తులను విక్రయిస్తుంది. గత ఐదు సంవత్సరాలలో దాని స్టాక్ కేవలం రూ.30 మాత్రమే పెరిగింది.డిక్సన్ టెక్నాలజీస్ (ఇండియా)డిక్సన్ మార్కెట్ విలువ సుమారు రూ.90,732 కోట్లు. దీని షేరు ధర రూ.15,697. దీని గతంలో 127కి చేరుకుంది కానీ ప్రస్తుతం రూ.53.16 వద్ద ట్రేడవుతోంది. కంపెనీకి 40 శాతం, 31.12 శాతం. డిక్సన్ మొబైల్ ఫోన్లు, టెలివిజన్లు, లైట్లు, కెమెరాలు వంటి ఎలక్ట్రానిక్స్‌ను తయారు చేస్తుంది. స్పీకర్, ఇయర్‌ఫోన్‌లను అభివృద్ధి చేయడానికి ఇది ఇటీవల బోట్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఇది ఇప్పటికే ఐదు సంవత్సరాలలో 600 శాతం కంటే ఎక్కువ రాబడిని అందించింది.ఇండియా లిమిటెడ్ ఇండియా మార్కెట్ విలువ సుమారు రూ.1.07 లక్షల కోట్లు. దీని షేరు ధర రూ.5,092. దీని 5 సంవత్సరాల సగటు %భాజు% 101, కానీ ప్రస్తుతం ఇది కేవలం 61 వద్ద ట్రేడవుతోంది. గత ఐదు సంవత్సరాలలో, ఈ స్టాక్ 351 శాతం రాబడిని ఇచ్చింది. విద్యుత్, ఆటోమేషన్ పరికరాలను తయారు చేస్తుంది. ఇది స్విస్ దిగ్గజం భారతీయ యూనిట్, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినూత్న సాంకేతికతలను ఉపయోగిస్తుంది

# ఒకేఒక్క సినిమా హిట్ 7 ఫ్లాప్స్



సినిమా ఇండస్ట్రీలో ఎంతో మంది అందాల భామలు కొన్ని సినిమాలేక పరిమితం అవుతున్నారు. అందం, అభినయం ఉన్నప్పటికీ కొంతమంది భామలు నాలుగు ఐదు సినిమాలు చేసి ఆతర్వాత కనిపించకుండా పోతున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ సినిమాలు మానేసి పెళ్లి చేసుకొని సెటిల్ అవుతున్నారు.సినిమా ఇండస్ట్రీలో ఎంతో మంది అందాల భామలు కొన్ని సినిమాలేక పరిమితం అవుతున్నారు. అందం, అభినయం ఉన్నప్పటికీ కొంతమంది భామలు నాలుగు ఐదు సినిమాలు చేసి ఆతర్వాత కనిపించకుండా పోతున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ సినిమాలు మానేసి పెళ్లి చేసుకొని సెటిల్ అవుతున్నారుసినిమా ఇండస్ట్రీలో ఎంతో మంది అందాల భామలు కొన్ని సినిమాలేక పరిమితం అవుతున్నారు. అందం, అభినయం ఉన్నప్పటికీ కొంతమంది భామలు నాలుగు ఐదు సినిమాలు చేసి ఆతర్వాత కనిపించకుండా పోతున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ సినిమాలు మానేసి పెళ్లి చేసుకొని సెటిల్ అవుతున్నారు.దాంతో అభిమానులు ఈ ముద్దుగుమ్మల కోసం సోషల్ మీడియాలో గాలిస్తున్నారు. ఇప్పుడు ఓ చిన్నదాని కోసం నెటిజన్స్ గూగుల్ లో తెగ గాలిస్తున్నారు. ఇంతకూ ఆ భామ ఎవరో తెలుసా.? తెలుగులో ఈ బ్యూటీ చేసింది ఎనిమిది సినిమాలు కానీ హిట్ అయ్యింది మాత్రం ఒకే ఒక్క సినిమా.దాంతో అభిమానులు ఈ ముద్దుగుమ్మల కోసం సోషల్ మీడియాలో గాలిస్తున్నారు. ఇప్పుడు ఓ చిన్నదాని కోసం నెటిజన్స్ గూగుల్ లో తెగ గాలిస్తున్నారు. ఇంతకూ ఆ భామ ఎవరో తెలుసా.? తెలుగులో ఈ బ్యూటీ చేసింది ఎనిమిది సినిమాలు కానీ హిట్ అయ్యింది మాత్రం ఒకే ఒక్క సినిమా.అందంలో ఈ అమ్మడు అప్సరస.. కెరీర్ పీక్ లో ఉండగానే సినిమాలకు దూరం అయ్యింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? అందం, అభినయం ఉన్నా కూడా సక్సెస్ సాధించలేకపోయింది ఈ బ్యూటీ. హీరోయిన్ గా చేసింది, సెకండ్ హీరోయిన్ గాను చేసింది అయినా కూడా ఆమెకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు.అందంలో ఈ అమ్మడు అప్సరస.. కెరీర్ పీక్ లో ఉండగానే సినిమాలకు దూరం అయ్యింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? అందం, అభినయం ఉన్నా కూడా సక్సెస్ సాధించలేకపోయింది ఈ బ్యూటీ. హీరోయిన్ గా చేసింది, సెకండ్ హీరోయిన్ గాను చేసింది అయినా కూడా ఆమెకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు.ఇంతకూ ఆమె ఎవరో కాదు టాలీవుడ్ బాపు బొమ్మ ప్రణీత సుభాష్. తన క్యూట్ లుక్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న ప్రణీత సుభాష్ కు మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ అమ్మడి అందానికి కుర్రకారు ఫిదా అయ్యారు. ఏం పిల్లో ఏం పిల్లడో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది ఈ అమ్మడు. హీరోయిన్ గా వరుసగా సినిమాలు చేసి మెప్పించింది.

# బ్లాక్ బస్టర్ పక్కా.. పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ రిలీజ్‌పై నిర్మాత రవిశంకర్ క్లారిటీ





టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఉస్తాద్ భగత్ సింగ్. గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ హిట్ అందించిన హరీష్ శంకర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తోంది.కాగా పవన్ కల్యాణ్ పొలిటికల్ కమిట్ మెంట్స్ కారణంగా గతంలో పలు మార్లు వాయిదా పడుతూ వచ్చిన ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ ఫినిషింగ్ స్టేజ్‌లో ఉన్నట్టు ఇప్పటికే వార్తలు వచ్చాయని తెలిసి ందే. అయితే సినిమా ఎప్పుడు విడుదలవుతుంది.. ఇంతకీ మిగిలిన అప్‌డే ట్స్ ఎప్పుడు వస్తాయంటూ తెగ డైలమాలో పడిపోయారు అభిమానులు. తాజాగా వన్ ఆప్ ది ప్రొడ్యూసర్ రవిశంకర్ చేసిన కామెంట్స్ అభిమానులను ఎగిరిగంతేసేలా చేస్తున్నా యి. ఆంధ్ర కింగ్ తాలూకా ఈవెంట్‌లో నిర్మాత రవిశంకర్ మాట్లాడుతూ.. మీరు ఓజీని ఎంజాయ్ చేశారు. ఉస్తాద్ భగత్ సింగ్ డబుల్ వినోదాన్ని అందిస్తుంది. పవన్ కల్యాణ్‌కు అభిమాని అయిన డైరెక్టర్ హరీష్ శంకర్ తన ఫేవరేట్ యాక్టర్‌కు అదిరిపోయే బ్లాక్ బస్టర్ అందించేందుకు చాలా బాగా కష్టపడుతున్నాడన్నారు.అంతేకాదు ఉస్తాద్ భగత్ సింగ్‌ను 2026 ఏప్రిల్‌లో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం. సినిమా విడుదలయ్యాక అన్ని రికార్డులు ఉస్తాద్ భగత్ సింగ్ కిందికే వస్తాయని ధీమా వ్యక్తం చేశారు రవి శంకర్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఉస్తాద్ భగత్ సింగ్ విడుదలపై కూడా హింట్ రావడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి.ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది..ఇప్పటికే లాంచ్ చేసిన ఉస్తాద్ భగత్ సింగ్ ఫస్ట్ గ్లింప్స్‌లో భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ ఉస్తాద్ భగత్ సింగ్‌లో తనదైన మ్యానరిజంతో సాగుతున్న పవన్ కల్యాణ్ డైలాగ్స్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. బ్లాక్ బస్టర్ గబ్బర్ సింగ్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో ఉస్తాద్ భగత్ సింగ్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.

## కుర్ర హీరోయిన్స్‌కు గట్టి పోటీ ఇస్తున్న ప్రియమణి

8 ఏళ్ల వయసులోనే నటిగా సినీప్రయాణాన్ని స్టార్ట్ చేసింది. 2003లో ఎవరే అతగాడు సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 2007లో తమిళ చిత్రం పరుత్తివీరన్‌లో ఉత్తమ నటిగా జాతీయ అవార్డును గెలుచుకుంది. ఇక మణిరత్నం దర్శకత్వం వహించిన రావణ్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది.18 ఏళ్ల వయసులోనే నటిగా సినీప్రయాణాన్ని స్టార్ట్ చేసింది. 2003లో ఎవరే అతగాడు సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 2007లో తమిళ చిత్రం పరుత్తివీరన్‌లో ఉత్తమ నటిగా జాతీయ అవార్డును గెలుచుకుంది. ఇక మణిరత్నం దర్శకత్వం వహించిన రావణ్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. కానీ ఈ సినిమా అంతగా విజయం సాధించలేదు. 18 ఏళ్ల వయసులోనే నటిగా సినీప్రయాణాన్ని స్టార్ట్ చేసింది. 2003లో ఎవరే అతగాడు సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 2007లో తమిళ చిత్రం పరుత్తివీరన్‌లో ఉత్తమ నటిగా జాతీయ అవార్డును గెలుచుకుంది. ఇక మణిరత్నం దర్శకత్వం వహించిన రావణ్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. కానీ ఈ సినిమా అంతగా విజయం సాధించలేదు.అయితే కొన్నాళ్లు తెలుగులో బిజీ హీరోయిన్ గా మారిన ప్రియమణి 2013లో వచ్చిన చెన్నై ఎక్స్ ప్రెస్ చిత్రంలో కనిపించింది. ఇందులో షారుఖ్ ఖాన్ తో కలిసి 1234 అనే స్పెషల్ సాంగ్ తో ఇరగదీసింది. అప్పట్లో ఈ సాంగ్ సెన్సేషన్ అయ్యింది. ఆ తర్వాత ది ఫ్యామిలీ మ్యాన్, ఆర్టికల్ 370 వంటి పాన్ ఇండియా ప్రాజెక్టులతో ఇండస్ట్రీలో సంచలనం సృష్టించింది.అయితే కొన్నాళ్లు తెలుగులో బిజీ హీరోయిన్ గా మారిన ప్రియమణి 2013లో వచ్చిన చెన్నై ఎక్స్ ప్రెస్ చిత్రంలో కనిపించింది. ఇందులో షారుఖ్ ఖాన్ తో కలిసి 1234 అనే స్పెషల్ సాంగ్ తో ఇరగదీసింది. అప్పట్లో ఈ సాంగ్ సెన్సేషన్ అయ్యింది. ఆ తర్వాత ది ఫ్యామిలీ మ్యాన్, ఆర్టికల్ 370 వంటి పాన్ ఇండియా ప్రాజెక్టులతో ఇండస్ట్రీలో సంచలనం సృష్టించింది.2017లో ప్రియమణి ఈవెంట్ మేనేజర్ నుండి సినిమా డైరెక్టర్‌గా మారిన ముస్తఫా రాజ్‌ను వివాహం చేసుకుంది. తాను మతాంతర వివాహం చేసుకోవడం వల్ల తనకు అనేక బెదిరింపులు వచ్చాయని తెలిపింది. పెళ్లి తర్వాత కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉన్న ఆమె ఆ తర్వాత బుల్లితెరపైకి ఎంట్రీ ఇచ్చింది. 2017లో ప్రియమణి ఈవెంట్ మేనేజర్ నుండి సినిమా డైరెక్టర్‌గా మారిన ముస్తఫా రాజ్‌ను వివాహం చేసుకుంది. తాను మతాంతర వివాహం చేసుకోవడం వల్ల తనకు అనేక బెదిరింపులు వచ్చాయని తెలిపింది. పెళ్లి తర్వాత కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉన్న ఆమె ఆ తర్వాత బుల్లితెరపైకి ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడిప్పుడే సినిమాల్లో నటిస్తుంది. ఆమె చివరిగా నటించిన సినిమా 'ఆఫికల్ ఆన్ డ్యూటీ' ఫిబ్రవరి 20, 2025న విడుదలైంది. ఇందులో కుంచాకో బోబన్ ప్రధాన పాత్ర పోషించారు. ఇక ఇప్పుడు ఫ్యామిలీ మ్యాన్ మూడో సీజన్ లో నటిస్తుంది. ఇప్పుడిప్పుడే సినిమాల్లో నటిస్తుంది. ఆమె చివరిగా నటించిన సినిమా 'ఆఫికల్ ఆన్ డ్యూటీ' ఫిబ్రవరి 20, 2025న విడుదలైంది. ఇందులో కుంచాకో బోబన్ ప్రధాన పాత్ర పోషించారు. ఇక ఇప్పుడు ఫ్యామిలీ మ్యాన్ మూడో సీజన్ లో నటిస్తుంది. ఇక సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ చిన్నది చీరకట్టులో నెటిజన్స్ మతి పోగొడుతుంది. తాజాగా మరోసారి చీరకట్టులో అదరగొట్టింది ఈ అమ్మడు.ఇక సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ చిన్నది చీరకట్టులో నెటిజన్స్ మతి పోగొడుతుంది. తాజాగా మరోసారి చీరకట్టులో అదరగొట్టింది ఈ అమ్మడు.




# 'అఖండ 2 తాండవం'పై భారీ హైప్ బాలకృష్ణ కెరీర్‌లో రికార్డ్ స్థాయి డీల్



నటసింహం నందమూరి బాలకృష్ణ%-%బోయపాటి శ్రీను కాంబినేషన్ అంటే మాస్ ఆడియన్స్‌కు ప్రత్యేకమైన క్రేజ్ ఉంటుంది.. ఈ కాంబోలో వచ్చిన సింహా, లెజెండ్ తర్వాత వచ్చిన అఖండ ఎంత పెద్ద బ్లాక్‌బస్టర్ అయిందో ప్రత్యేక ంగా చెప్పాల్సిన పని లేదు. ఇప్పుడు అదే కాంబినేషన్‌లో వస్తున్న సీక్వెల్ 'అఖండ 2 తాండవం' మార్కె ట్‌లో సంచలన క్రేజ్‌ను సృష్టిస్తోంది.ఈ సినిమాపై బిజినెస్ సర్కిల్స్‌లో ఎంతటి డిమాండ్ ఉందో చెప్పడానికి ప్రీ రిలీజ్ బిజినెస్ చూస్తే సరిపోతుంది. బాలయ్య కెరీర్‌లో ఇప్పటివరకు ఏ సినిమాకు రాని స్థాయిలో భారీ రేట్లు ఈ సినిమాకు పలికాయి.ట్రేడ్ సర్కిల్స్ సమాచారం ప్రకారం, అఖండ 2 వరల్డ్‌వైడ్ థియేట్రికల్ రైట్స్ 120 కోట్లకు పైగా అమ్ముడయ్యాయి. తెలుగు రాష్ట్రాల నుంచే 100 కోట్లకు పైగా బిజినెస్ జరిగినట్టు తెలుస్తుంది. రెస్ట్ ఆఫ్ ఇండియా తో పాటు ఓవర్సీస్‌లో కూడా భారీ డిమాండ్ ఉంది. రైట్స్ మార్కెట్‌లో హాట్ కేకుల్లా అమ్ముడవుతుంది. ఇంత భారీ రేటు పలకడానికి ప్రధాన కారణం బాలయ్య%-%బోయపాటి కాంబినేషన్‌పై ఉన్న అఖండ నమ్మకం, అలాగే 'అఖండ' సినిమాతో ఏర్పడిన రికార్డు స్థాయి మాస్ క్రేజ్. బాలకృష్ణ కెరీర్‌లో ఇప్పటి వరకు హయ్యస్ట్ గ్రాస్ చేసిన సినిమా 'అఖండ'. కరోనా తర్వాత విడుదలై కూడా ?130 కోట్లు వసూలు చేసింది.ఆ తరువాత వచ్చిన సినిమాలు 100 కోట్ల మార్క్‌ను దాటినా, 150 కోట్ల క్లబ్‌లోకి ఎంటర్ కావడం లేదు. ఇక 'అఖండ 2' విషయంలో మాత్రం ట్రేడ్ అనలిస్టులు భారీ అంచనాలతో ఉన్నారు.ప్రీ రిలీజ్ బిజినెస్ 120 కోట్లను దాటడంతో, మూవీ 150 కోట్లు కాకపోయినా, 200 కోట్ల వైపు దూసుకెళ్లే అవకాశం ఉందని ట్రేడ్ టాక్. 'అఖండ 2 తాండవం' డిసెంబర్ 5న థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. మాస్, ఫ్యామిలీ, యువ ప్రేక్షకులు అందరూ ఎదురు చూస్తున్న సినిమా కావడంతో మొదటి రోజు నుంచే 'అఖండ' స్థాయి కలెక్షన్లు వచ్చే అవకాశముందని ట్రేడ్ అంచనా. బాలయ్య%-%బోయపాటి కాంబినేషన్ మళ్లీ బాక్సాఫీస్ వద్ద పాత హిస్టరీని రిపీట్ చేస్తుందా? లేక కొత్త హిస్టరీ క్రియేట్ చేస్తుందా? అన్నదానిపై ఇప్పుడు పరిశ్రమ అంతా దృష్టి పెట్టింది.

# కరీంనగర్‌లో కొత్త కార్పొరేషన్ అధ్యక్షుడికి మైనారిటీ సెల్ శుభాకాంక్షలు...






**కరీంనగర్ టౌన్ నవంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ కార్పొరేషన్ కొత్త అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన వైద్యుల అంజన్ కుమార్ ని జిల్లా మైనారిటీ సెల్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ తజూద్దీన్, వైస్ చైర్మన్ కలీమ్ ఉద్దీన్, లయీక్ ఖాద్రి, నేహల్, రెహ్మాన్, అమెరిక్, అజీమ్ సహా పలువురు కాంగ్రెస్ నాయకులు అంజన్ కుమార్ నీ ఘనంగా సన్మానించారు.స్థానిక అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో మైనారిటీ వర్గాల సమస్యల పరిష్కారానికి కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా నేతలు ఆకాంక్ష వ్యక్తం చేశారు.



# వెనక్కు తగ్గిన శర్వానంద్ 'బైకర్' బాలయ్య అఖండ కారణమా




టాలీవుడ్ టాలెంటెడ్ హీరో శర్వానంద్ హీరోగా నటించిన తాజా చిత్రం 'బైకర్ ' విడుదల వాయిదా పడింది. అభిలాస్ కంకర దర్శకత్వం వహించిన ఈ స్పోర్ట్స్ డ్రామాలో మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, యువీ క్రియేషన్స్ నిర్మాణంలో చిత్రం రూపొందుతుంది. మూవీకి జిబ్రాన్ సంగీతం అందించారు. సీనియర్ హీరో డాక్టర్ రాజశేఖర్ ఈ సినిమాలో కీలకమైన స్పెషల్ రోల్‌లో కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, సాంగ్స్‌కి ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చిన నేపథ్యంలో శర్వానంద్ అభిమానులు సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.మైత్రి మూవీ మేకర్స్ డిసెంబర్ 6న సినిమా విడుదల చేయాలని ముందుగా ప్లాన్ చేసినప్పటికీ, లేటెస్ట్ సమాచారం ప్రకారం సినిమా రిలీజ్‌ను వాయిదా వేసే అవకాశాలు ఖాయం అయినట్టుగా తెలుస్తోంది. కారణం సినిమాలో భారీగా ఉన్న వీఎఫెక్స్ షాట్స్. ప్రస్తుతం ఇవి పూర్తిగా సిద్ధమవకపోవడంతో మూవీని వాయిదా వేశారు. క్వాలిటీ విషయంలో ఎలాంటి కాంప్రమైస్ కాకుండా, మంచి విజువల్ ఎక్స్పీరియన్స్ అందించాలనే ఉద్దేశంతో మేకర్స్ విడుదల తేదీని మార్చాలని నిర్ణయించుకున్నారు. త్వరలోనే రిలీజ్ పోస్ట్పోన్‌పై అధికారిక అనౌన్స్‌మెంట్ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుత సమాచారం ప్రకారం సినిమా ఒక వారం వరకు వాయిదా పడే అవకాశం ఉన్నప్పటికీ, కొత్త విడుదల తేదీపై మాత్రం ఇంకా స్పష్టత రాలేదు.ఈ నిర్ణయంతో శర్వానంద్ ఫ్యాన్స్ కొంత నిరాశ చెందుతున్నప్పటికీ, మెరుగైన క్వాలిటీ కోసం తీసుకున్న ఈ నిర్ణయాన్ని చాలా మంది మెచ్చుకుంటున్నారు. మరోవైపు డిసెంబర్ 5న రిలీజ్ అవుతున్న బాలకృష్ణ అఖండ 2తో కూడా పోటీ పడడం ఎందుకా అని కూడా కాస్త వెనక్కు తగ్గినట్టు తెలుస్తుంది. కొన్నాళ్లుగా శర్వానంద్‌కి సరైన సక్సెస్ లేదు. ఎంత హార్డ్ వర్క్ చేసిన కూడా సక్సెస్ రాకపోవడంతోఈ సారి బైకర్‌తో మంచి హిట్ కొట్టాలనే కసిమీద ఉన్నాడు శర్వా.